విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా
స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల
వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189



TITLE Code TEL TEL12230

మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA





హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల,వరంగల్,జగిత్యాల    శుక్రవారం 20 డిసెంబర్ 2024    పేజీలు :5 వేల : 2.00


# రేషన్ కార్డుపై సన్నబియ్యం

## అసెంబ్లీ వేదికగా శుభవార్త చెప్పిన ప్రభుత్వం!



**మన వార్త** తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాది గడిచింది. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే కొత్త రేషన్‌కార్డులు ఇస్తామని, రేషన్ కార్డుపై పేదలకు సన్న బియ్యం పంపిణీ చేస్తామని ప్రకటించింది.కానీ, ఏడాది పాలన ముగిసినా కొనత్త రేషన్‌కార్డులు మంజూరు చేయలేదు. సన్నబియ్యం పంపిణీ చేయలేదు. ఈ క్రమంలో ప్రభుత్వం హామీలు నెరవేర్చాలన్న డిమాండ్ పెరుగుతోంది. ఈ నేపథ్యంలో సన్న బియ్యం పంపిణీకి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఈ క్రమంలోనే వానాకాలం సన్నవడ్ల సాగును ప్రోత్సహించింది. క్వింటాల్‌కు రూ.500 బోనస్ ఇస్తామని ప్రకటించింది. దీంతో రైతులు గణనీయంగా సన్నవడ్లు సాగు చేశారు. ప్రభుత్వం కూడా బోనస్ చెల్లించి కొనుగోలు చేస్తోంది. ధాన్యం సేకరణ ప్రస్తుతం జరుగుతోంది మరో నెల రోజులపాటు కొనుగోళ్లు సాగే అవకాశం ఉంది. మిల్లింగ్‌కు మరో నెల రోజులు సమయం పడుతుందని ప్రభుత్వం భావిస్తోంది.రెండు నెలల్లో సన్నబియ్యం..ప్రస్తుతం రేషన్ కార్డులపై పంపిణీ చేస్తున్న దొడ్డు బియ్యం పక్కదారి పడుతున్నాయి. చాలా మంది బియ్యాన్ని తినకుండా విక్రయిస్తున్నారు. మిల్లర్లు వీటిని కొనుగోలు చేసి రీసైక్లింగ్ చేస్తున్నారు. కొందరు మహారాష్ట్ర, కర్ణాటకకు తరలిస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం రేషన్ బియ్యం పక్కదారి పట్టకుండా ఉండేందుకు సన్న బియ్యం పపిణీ చేయాలని నిర్ణయించింది. రాబోయే రెండు నెలల్లో సన్న బియ్యం పపిణీ చేసేలా కసరత్తు చేస్తోంది. వానాకాలం సేకరించిన సన్న బియ్యం మిల్లింగ్ తర్వాత రేషన్ కార్డుపై ఒక్కొక్కరికి 6 కిలోల చొప్పున పంపిణీ చేయాలని నిర్నయించింది.అసెంబ్లీలో ప్రకటన..రాష్ట్రంలో ప్రస్తుతం 90 లక్షల తెల్ల రేషన్ కార్డులు ఉన్నాయి. వీరికి నెలనెలా దొడ్డు బియ్యం పంపిణీ జరుగుతోంది. ఆ స్థానంలో రెండు నెలల్లో సన్న బియ్యం పంపిణీ చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. ఈమేరకు అసెంబ్లీ బేదికగా పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ప్రకటన చేశారు. మిల్లింగ్ పూర్తయిన వెంటనే పంపిణీ ప్రారంభిస్తామని తెలిపారు. దొడ్డు బియ్యం పక్కదారి పట్టకుండా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. యాసంగిలోనూ సన్న వడ్లు సాగుచేసిన రైతులకు బోనస్ ఇస్తామని తెలిపారు. సన్న బియ్యం పంపిణీ చేయడం ద్వారా చాలా మంది తింటారని తెలిపారు. దీంతో ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుందని పేర్కొన్నారు.

# మరో అంతుచిక్కని వ్యాధి

## సోకిందంటే డ్యాన్స్ చేసినట్టు వణికిపోతారు




**మన వార్త** ఉగాండాను కొత్త మహమ్మారి భయపెడుతోంది. ఆ మహమ్మారి పేరు డింగా.. డింగా.. అంటే డ్యాన్స్ చేస్తున్నట్టు వణికిపోవడమని అర్థం. ఆ దేశంలో ఈ కొత్త రోగం పుట్టుకొచ్చింది.కొన్నిరోజులుగా వేధిస్తున్న ఈ వ్యాధితో అక్కడి ప్రభుత్వం తలపట్టుకుంది. ఎందువల్ల వస్తుందో, ఏ మందులు వాడాలో తెలియదు. 300కి పైగా కేసులు నమోదవ్వడంతో అక్కడి ప్రజలు భయపడుతున్నారు. రోగం వచ్చిందంటే చాలు నియంత్రణ లేకుండా ఒళ్లు ఊగిపోతుంది.జ్వరం, వీక్‌నెస్, పక్షవాతం వచ్చిన ఫీలింగ్ దీని లక్షణాలు. కొందరు నడవలేకపోతున్నారు. దీనిపై జాతీయ మీడియా ఓ కథనాన్ని ప్రచురించింది. ఉగాండాలోని బుండిబాగ్యో ప్రాంతంలో ఈ మిస్టరీ వ్యాధి వేగంగా విస్తరిస్తోంది. ఈ వ్యాధితో ఇప్పటిదాకా ఎలాంటి మరణం సంభవించలేదు. అలాగే ఈ వ్యాధిని నియంత్రించేందుకు వైద్యులు యాంటీబయాటిక్స్ సాయం తీసుకుంటున్నట్టు తెలుస్తోంది. డింగా డింగా వ్యాధితో బాధపడుతున్న రోగులు వారం రోజుల్లో కోలుకుంటారట.అటు డెమోక్రాటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగోలో కూడా మరో వింత వ్యాధి ప్రబలుతోంది. ఈ వ్యాధి కారణంగా అక్కడి ప్రజలు జ్వరం, తలనొప్పి, దగ్గు, ముక్కు కారడం, శరీరమంతా నొప్పులు వంటి లక్షణాలను ఎదుర్కొంటున్నారు. కాంగోలో 400 మందికి పైగా ఈ వ్యాధి బారినపడ్డారు. జ్వరం, పక్షవాతం, వారి శరీరం అనియంత్రిత, వణుకు మొదలవడం వంటి లక్షణాలు ఉన్నాయట.

# కానిస్టేబుల్ కుటుంబానికి ఆర్థిక సాయం




**మన వార్త** గతేడాది డిసెంబర్‌లో రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన పాలకొండ పోలీస్‌స్టేషన్ కానిస్టేబుల్ కె.సత్యనారాయణ కుటుంబానికి పోలీస్ శాలరీ ప్యాకేజి ( ఎస్‌బిఐ ప్రమాద మరణ ప్రయోజనాలు) ద్వారా మంజూరు చేసిన రూ.75 లక్ష చెక్కును బుధవారం ఎస్‌పి ఎస్‌వి మాధవ్‌రెడ్డి అందజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ శాఖా పరంగా ఇంకా రావాల్సిన ప్రయోజనాలను త్వరితగతిన అందేలా చూస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఆర్ డిఎస్‌పి థామస్‌రెడ్డి, ఎస్‌బి సిఐ రంగనాథం, ఆర్‌ఐలు నాయుడు, శ్రీరాములు, సూపరింటెండెంట్ సూర్యకుమారి, తదితరులు పాల్గొన్నారు.

## ఒక్క క్లిక్‌తో భూమి వివరాలు పొందేలా “భూ భారతి”




**మన వార్త** తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం గత భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) ప్రభుత్వం తీసుకొచ్చిన ఇంటిగ్రేటెడ్ ల్యాండ్ రికార్డ్స్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ “ధరణి”ని రద్దు చేసి, “భూ భారతి” అనే కొత్త విధానాన్ని ప్రవేశపెట్టింది.రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రాష్ట్ర అసెంబ్లీలో కొత్త బిల్లు %-% తెలంగాణ భూ భారతి (హక్కుల రికార్డు) బిల్లు, 2024, “ధరణి” అని కూడా పిలువబడే భూమి మరియు పట్టాదార్ పాస్‌బుక్స్ చట్టం, 2020 లో మునుపటి తెలంగాణ హక్కులను రద్దు చేయాలని కోరుతూ రాష్ట్ర అసెంబ్లీలో ప్రవేశపెట్టారు.ధరణి ల్యాండ్ రికార్డ్స్ పోర్టల్ ప్రజలకు అనేక సమస్యలను కలిగించింది, ఎందుకంటే వారిలో చాలా మంది తమ భూమి హక్కులు రికార్డులలో అదృశ్యమయ్యాయని ఫిర్యాదు చేశారు. 18 రాష్ట్రాలలో హక్కుల వ్యవస్థ రికార్డులను అధ్యయనం చేసిన తర్వాత తాము ముసాయిదా భూభారతి బిల్లును సిద్ధం చేశాం. జిల్లా కలెక్టరేట్లలో తీవ్ర చర్చలు జరపడమే కాకుండా ఎమ్మెల్యేలు, మేధావుల అభిప్రాయాలను సేకరించేందుకు 40 రోజుల పాటు ఆ శాఖ వెబ్‌సైట్‌లో ఉంచినట్లు మంత్రి తెలిపారు. ప్రతిపాదిత భూ భారతి బిల్లులో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని భూభాగాలకు సంబంధించిన రికార్డు “భూధార్”ను రూపొందించడానికి అవకాశం ఉంది. యాజమాన్య హక్కులను పరిరక్షించడంతో పాటు మౌస్ క్లిక్‌తో భూమి వివరాలను పొందేలా చూసేందుకు భూ యజమానులకు ఆధార్ కార్డుల తరహాలో “భూధార్” కార్డులను అందజేస్తామని ఆయన చెప్పారు.

## యూజ్ లెస్ ఫెలో..సభలో హరీశ్ రావు వ్యాఖ్యలపై దుమారం...



**మన వార్త** సభలో హరీశ్ రావు వ్యాఖ్యలపై గందరగోళం ఏర్పడింది. రాష్ట్ర రుణాలపై స్వల్ప కాలిక చర్చ సమయంలో ‘ఎవడయ్యా యూజ్ లెస్ ఫెలో దొంగ అన్నది’ అని హరీశ్ రావు అన్నారు.ఈ వ్యాఖ్యలపై కాంగ్రెస్ సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అయితే నన్ను దొంగ అంటే నేను యూజ్ లెస్ ఫెలో అన్నాను ఇది తప్పా? వాళ్లు అనవద్దు కదా అని హరీశ్ రావు ప్రశ్నించారు. దీంతో గందరగోళం మరింతగా పెరిగింది.ఈ క్రమంలో మాట్లాడిన శ్రీధర్ బాబు.. కాంగ్రెస్ సభ్యులు మాట్లాడింది మైక్ లో మాట్లాడలేదని అది ఎవరికి వినబడలేదని కానీ హరీశ్ రావు మైక్ లో మాట్లాడింది అందరికీ వినిపించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అయితే తనను దొంగ అంటేనే నేను అలా అన్నానని తనను అన్న సభ్యుడిని శ్రీధర్ బాబు సమర్థిస్తారా అని హరీశ్ రావు ప్రశ్నించారు. తనపై రన్నింగ్ కామెంటరీ చేసిన సభ్యుడిని నేను అన్నానన్నారు.ఈ క్రమంలో ‘రాజగోపాల్ రెడ్డి మీరు హోమ్ మినిస్టర్ అయ్యాక మైక్ ఇస్తారని. ఇప్పుడు మీకు హెలిజిబులిటి లేదన్నారు. మీరు హోం మంత్రి కావాలి. ఐ విష్ యూ షుడ్ హోమ్ మినిస్టర్ అని హరీశ్ రావు అన్నారు.సభను నడిపే పద్ధతి ఇది కాదన్నారు. హరీశ్ రావు వ్యాఖ్యలపై స్పందించిన రాజగోపాల్ రెడ్డి.. హరీశ్ రావుతో సీనియర్ సభ్యుడు. ఆయన నాకు వ్యక్తిగతంగా దగ్గరి మిత్రుడు.ఆన్ రికార్డు మైక్ లో ఓ సభ్యుడిని యూజ్ లెస్ ఫెలో అనడం సరికాదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మంచి పనులు చేస్తుంటే మీరు జీర్ణించుకోవడం లేదు. ఇక్కడ మాట్లాడేదంతా తెలంగాణ ప్రజలు వింటున్నారు. మేమే అధికారంలో ఉంటామని మీరనుకున్నారు.కానీ ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించారు. సీఎం నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం మంచి పనులు చేస్తుంటే జీర్ణించుకోలేక అసహనంతో ఒక సభ్యుడిని పట్టుకుని అలా మాట్లాడుతున్న హరీశ్ రావు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఇక మీ ఆటలు సాగవని.. హరీశ్ రావుకు ఏమాత్రం ఈ సభపై, సభ్యుల గౌరవం, తెలంగాణ ప్రజలపై గౌరవం ఉన్నా బేషరతుగా క్షమాపణలు చెప్పాలి. ఈ మాట మరో కొత్త సభ్యుడెవరైనా అంటే పోనిలే అనుకునేవాళ్లం కానీ హరీశ్ రావు లాంటి సీనియర్ సభ్యుడు ఇలాంటి మాట్లాడటం బాధకరం అన్నారు. కాగా హరీశ్ రావు వ్యాఖ్యలను స్పీకర్ రికార్డులో నుంచి తొలగించారు.


మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను
స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA


## అల్కాపురి కాలనీలో హైడ్రా దూకుడు

### అపార్ట్ మెంట్లలోని షాపులు కూల్చివేత




**మన వార్త** మణికొండలో కూల్చివేతలు చేపట్టారు హైడ్రా అధికారులు.స్థానిక అల్కాపురి కాలనీలోని ఓ అపార్ట్‌మెంట్ లో అనుమతి లేకుండా నిర్మించిన కమర్షియల్ షెట్టర్స్ ను తొలగించారు అధికారులు.రెసిడెన్షియల్ గా అనుమతులు తీసుకొని కమర్షియల్ గా వ్యాపార సముదాయాలు నడిపిస్తున్నట్లు ఫిర్యాదులు వచ్చిన క్రమంలో గత వారం స్పాట్ విజిట్ చేసిన హైడ్రా కమీషనర్ రంగనాథన్ షట్టర్ల కూల్చివేతకు ఆదేశాలు జారీ చేశారు. కమీషనర్ అదేశాల మేరకు అక్రమంగా నడుస్తున్న వ్యాపార సముదాయాలను తొలగించారు అధికారులు. ఈ క్రమంలో అధికారులకు వ్యాపారస్తులకు మధ్య తీవ్ర వాగ్వాదం నెలకొంది.గత కొన్ని సంవత్సరాలుగా వ్యాపారం కొనసాగిస్తున్నామని.. మణికొండ మునిసిపాలిటీ కి లక్షల రూపాయలు కమర్షియల్ ట్యాక్స్ చెల్లిస్తున్నామని అన్నారు వ్యాపారస్తులు. రెసిడెన్షియల్ నుండి కమర్షియల్ గా కన్వర్షన్ కూడా అయిందని.. ఓ బడా వ్యక్తి ఒత్తిడి మేరకు కూల్చివేతలు చేసారంటూ దుమ్మెత్తి పోస్తున్న వ్యాపారులు. సదరు బడా వ్యక్తి వద్ద డబ్బులు డిమాండ్ చేసాడని... డబ్బులు ఇవ్వకపోతే అతని పలుకుబడి ఉపయోగించి అధికారులను ఒత్తిడి చేసాడని అంటున్నారు వ్యాపారస్తులు.తెల్లవారుజామున ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా కూల్చివేతలు చేపట్టడం అన్యాయమని.. హైడ్రా కమీషనర్ రంగనాథన్ కు ఇందులో ఉన్న ఇంట్రెస్ట్ ఏంటని ప్రశ్నిస్తున్నారు వ్యాపారస్తులు. డబ్బులు ఇవ్వకుంటే షాపులు కూల్చేస్తారా అంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు వ్యాపారస్తులు. తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నారు వ్యాపారస్తులు.

# ఇంటి పన్ను కడితేనే ఇందిరమ్మ ఇండ్ల అప్లికేషన్ ఆన్లైన్ చేస్తాము

**-అవినీతికి పాల్పడుతున్న చింతలపాలెం గ్రామ పంచాయితీ అధికారులు..**

**హుజూర్ నగర్ డిసెంబర్ 19 మనవార్త**

సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గం చింతలపాలెం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల సర్వే గత కొద్ది రోజుల నుండి జరుగుతున్నది. ఇట్టి సర్వే కి సంబంధించి దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల నుండి అక్రమంగా డబ్బులు ఇంటి పన్ను పేరుతో వసూలు చేస్తున్నారు. మీరు ఇంటి పన్ను కడితేనే గవర్నమెంట్ ఇంటి దరఖాస్తులు ఆన్లైన్ చేయమన్నది. లేకపోతే ఇంటి పన్ను కట్టకపోతే మీ ఇండ్లు ఆన్లైన్ చేయము అని చెప్పి వారిని బెదిరించి వారి వద్ద నుండి అక్రమంగా డబ్బులు వసూలు చేస్తున్నారు. ఇట్టి ఇంటి పన్నుకు సంబంధించిన ఇంటి పన్ను రసీదు పై ఎటువంటి గ్రామపంచాయతీ ముద్ర లేకుండా పంచాయతీ కార్యదర్శి సంతకం లేకుండా డబ్బులు వసూలు చేస్తున్నారు.ఇట్టి విషయంపై గ్రామపంచాయతీ అధికారులను ప్రశ్నిస్తే పొంతన లేని సమాధానాలు చెప్తున్నారు. ఇట్టి విషయాన్ని ఎంపీడీవో దృష్టికి తీసుకుని వెళతానంటే ఎంపీడీవో పైసలు వసూలు చేయమని చెప్తున్నారు అని బాధ్యత లేని సమాధానం చెబుతున్నారు.ప్రభుత్వం ప్రతి ఒక్క పేదవాడికి ఇల్లు నిర్మించాలి అనే సంకల్పంతో ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రారంభిస్తే మొదట్లోనే ఇట్టి పథకానికి తూట్లు పొడుస్తున్న అవినీతి అధికారులు పై కఠిన చర్యలు తీసుకోవాలి అని చింతలపాలెం గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# అయోమయంలో ఐడిఎస్ఎంటి ప్లాట్ల లబ్ధిదారులు



**-సర్వేకు స్థానిక నాయకుల అండ ఉందని ఆరోవణలు..**

**జహీరాబాద్, డిసెంబర్ 19 (మన వార్తా):** 158 సర్వే నంబర్ గల భూమిని సర్వే చేయడంతో, ప్లాట్ల లబ్ధిదారులు అయోమయంలో పడ్డారు. జహీరాబాద్ పురపాలక సంఘం పరిది లో గల 158 సర్వే నంబర్ తో పాటు పలు సర్వే నవంబర్ లలో ఐడిఎస్ఎంటి కాలనీ గా లేఔట్ వేసి గతంలో పురపాలక సంఘం ఆధ్వర్యంలోనే లబ్ధిదారులకు ప్లాట్లను విక్రయించారు. అట్టి ప్లాట్ల పై కోర్టు కేసు ఉండడం తో పాటు, ప్లాట్లు కొన్న వారి ఆర్థిక పరిస్థితి ఇల్లు నిర్మించుకునే స్థాయి లేకపోవడంతో, ఎక్కువ మొత్తంలో ప్లాట్లు ఖాళీగా ఉన్నాయి. ఇదిలా ఉండగా ఓ వ్యక్తి 158 సర్వే నంబర్ లో తనకు సంబంధించిన 10 ఎకరముల భూమి ఉన్నదని, సర్వే ద్వారా భూమి సరిహద్దులు గుర్తించడానికి కోర్టు అనుమతితో, పోలీసు అధికారుల సంరక్షణలో సర్వే చేయించారు. సర్వే చేసిన భూమిలో తమ ఇండ్లు, ప్లాట్లు ఉన్నాయని, తమకు ప్రభుత్వం విక్రయించిన భూమిలో ప్రైవేటు వ్యక్తి ఎలా సర్వే చేస్తారని ప్రశ్నిస్తున్నారు. ఇందులో స్థానిక రాజకీయ నాయకుల అస్థం ఉన్నదని, ప్రజల పక్షాన ఉండవలసిన రాజకీయ నాయకులు కార్పొరేట్ సంస్థలకు అండగా ఉంటున్నారని ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిదులు తమకు న్యాయం చేయాలని తమ ఇండ్లను, ప్లాట్లను కాపాడి తమకు న్యాయం చేయాలని కోరుతున్నారు.

# జగిత్యాల సబ్ జైలులో గుండెపోటుతో రిమాండ్ ఖైదీ మృతి



**జగిత్యాల డిసెంబర్ 19 మన వార్త ప్రతినిధి సాకేత**

జగిత్యాల జిల్లా కేంద్రంలో మల్యాల మం. రామన్నపేట గ్రామానికి చెందిన క్యాతం మల్లేశం ఓ కేసులో జగిత్యాల సబ్ జైలులో రిమాండ్ ఖైదీగా డిసెంబర్ 4న వెళ్లడం జరిగింది. గురువారం రోజు తెల్లవారుజామున గుండెపోటుకు గురయ్యాడు. వెంటనే జైలు సిబ్బంది హుటాహుటిన ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ క్రమంలో చికిత్స పొందుతూ మల్లేశం మృతి చెందాడు. గతంలో మల్లేశం కు ఓపెన్ హార్ట్ సర్జరీ అయిందని షుగర్ పేషెంట్ కాబట్టి ఇన్సులిన్ వాడుతున్నారని బంధువులు తెలిపారు. మాకు సంబంధించినంత వరకు చనిపోయే వరకు ఎలాంటి ఇన్ఫర్మేషన్ చెప్పలేదని బంధువులు రోదిస్తుంటే అవుట్ పేషెంట్ గురించి ఎక్కడా కూడా వివరాలు బయటకు వెల్లడించకుండా మళ్లీ తిరిగి జైలుకి తీసుకు వస్తాం కాబట్టి అనుకొని పరిస్థితిలో రెండవసారి మళ్లీ శ్వాస ఇబ్బంది వల్ల హాస్పిటల్ తీసుకువెళ్లి చికిత్స చేపిస్తున్న క్రమంలో హార్ట్ స్ట్రోక్ రావడం జరిగిందని మల్లేశం మృతి చెందాడని పోలీసులు తెలిపారు.

# ముంగి పరిశ్రమ వాహనాల పార్కింగుతో పొంచి ఉన్న ప్రమాదం




**జహీరాబాద్, డిసెంబర్ 19 (మన వార్తా):** ఆర్ అండ్ బి రోడ్డు పై ప్రైవేటు పరిశ్రమ కార్మికుల ద్విచక్ర వాహనాలు పార్కింగ్ చేయడంతో, ఆ ప్రాంతంలో ప్రయాణించడానికి ఇబ్బందులు పడుతున్నామని ఆ రోడ్డు పై ప్రయాణించే వాహన చోదకులు అంటున్నారు. జహీరాబాద్ పురపాలక సంఘం పరిదిలో గల ముంగి పరిశ్రమ లో విధులు నిర్వహించే కార్మికులు తమ ద్విచక్ర వాహనాలను పరిశ్రమ ముందు ఉన్న ఆర్ అండ్ బి స్థలంలో పార్కింగ్ చేస్తున్నారు. అక్కడి రోడ్డు మూల మలుపు ఉండడంతో పాటు, పరిశ్రమ కార్మికుల ద్విచక్ర వాహనాలు రోడ్డుపై ఉండడంతో ఆ రోడ్డు పై రాకపోకలు కొనసాగించడానికి ఇబ్బందులు పడుతున్నామని, వాహన ప్రమాదాలు సంభావిస్తున్నాయని, కొన్ని సందర్భాల్లో ప్రమాదం వలన ప్రయాణికులు తీవ్ర గాయాలకు గురి అవుతున్నారని ఆ రోడ్డుపై ప్రయాణించే కొందరు వాహన చోదకులు తెలిపారు. సంబంధిత శాఖ అధికారులు చర్యలు తీసుకుని ఆర్ అండ్ బి రోడ్డుపై పార్కింగ్ చేసే ముంగి పరిశ్రమ కార్మికుల వాహనాలను తొలగించాలని కోరుతున్నారు.

# కౌకూర్ భరత్ నగర్ పర్యటించిన మైనంపల్లి హనుమంతరావు



**మల్కాజ్గిరి జిల్లా డిసెంబర్ 19 మన వార్త జిల్లా ప్రతినిధి అంతోని :** మల్కాజ్గిరి నియోజకవర్గ అల్వాల్ జిహెచ్ఎంసి పరిధిలోని మచ్చ బొల్లారం 133 డివిజన్ భరత్ నగర్ రాజీవ్ గృహకల్ప కాలనీలో మేడ్చల్ మల్కాజ్గిరి ఇంచార్జ్ మైనంపల్లి హనుమంతరావు పర్యటించారు.భరత్ నగర్ లో ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించారు ప్రజా సంక్షేమం పట్ల వ్యక్తిగతంగా 20కి పైగా నీటి కనెక్షన్లను స్పాన్సర్ చేశారు. గత రెండేళ్లుగా భరత్ నగర్ బాంబే కాలనీ వాసులు 18 అడుగుల రోడ్డు మంజూరైన సరియైన రోడ్డు సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్నారు. మైనంపల్లి హనుమంతరావు భరత్ నగర్ మరియు వాంబే కాలనీలను కలుపుతూ 30 అడుగుల ప్రధాన రహదారి ఆమోదించారు. డ్రైనేజీ వ్యవస్థలను పరిశీలించారు మౌలిక సదుపా యాలు భరతనార్ బస్ స్టాప్ వద్ద మెడికల్ స్టోర్ దగ్గర వాల్ మంజూరు చేయడానికి చర్చించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్. మల్లికార్జున్. కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# 22న ఆశా జాతను జయప్రదం చేయండి సిఐటియు పిలుపు



**గండీడ్. డిసెంబర్ 19. మన వార్త ప్రతినిధి :**

22న ఆశ జాతను జయప్రదం చేయాలని సిఐటియు గురువారం గండిడ్ మండల కేంద్రంలో తెలంగాణ ఆశ వర్కర్స్ యూనియన్ సిఐటియు గండీడ్ మండల కమిటీ ఆధ్వర్యంలో వాటర్ ట్యాంకు దగ్గర గోడ పత్రికను విడుదల చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి మాట్లాడుతూ ఆశా వర్కర్లకు కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టోలో పెట్టిన విధంగా 18 వేల వేతనం అమలు పరచాలని, ఈఎస్ఐ,పిఎఫ్ గ్రాటివిటీ, పెన్షన్స్ సౌకర్యం రిటైర్మెంట్ రిటైర్మెంట్ బెనిఫిట్ కల్పించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ఆశా రాష్ట్ర జాత తిరుగుతూ 22వ తేదీన మహబూబ్నగర్ జిల్లా కేంద్రానికి ఈ జాత వస్తుందని, జిల్లాలోని ఆశ వర్కర్లందరూ ఈ జాతకు ఘనసాగం పలకడానికి మధ్యాహ్నము 12:30 గంటల వరకు మున్సిపల్ టౌన్ హాల్ మహబూబ్నగర్ కు పెద్ద ఎత్తున తల్లి రావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఆశా యూనియన్ మండల అధ్యక్షురాలు నహీదా మాట్లాడుతూ 19 సంవత్సరాలుగా ఆశ వర్కర్లు పనులు చేస్తున్నారని. చాలీచాలని పారితోష్కాలతో సంబంధం లేని పనులను ప్రభుత్వం చేఈ స్తుందని ఆశలకు 18 వేలవేతనం ఇవ్వాలని, ఇతర సౌకర్యాలు కల్పించాలని ఆమె డిమాండ్ చేశారు. గండిడ్ మండలం నుండి రాష్ట్ర జాతకు ఘనంగా స్వాగతం పలకడానికి బొడ్డెమ్మలతో కోలాటాలతో బతకమ్మ లతో స్వాగతం పలుకుతామని ఆమె తెలిపారు. ఇందులో సిఐటియు నాయకులు జాంగిర్ ఆశ యూనియన్ నాయకురాలు శ్యామలమ్మ, కిష్టమ్మ భగవంతుమ్మ తదితరులు పాల్గొన్నారు.ఇట్లు ఆశా వర్కర్స్ యూనియన్ నాయకురాలు గండేడ్ మండల అధ్యక్షురాలు

# అమిత్ షా దిష్టిబొమ్మ దహనం..



**-క్షమాపణ చెప్పాలి..**

**మల్కాజ్గిరి జిల్లా డిసెంబర్ 19 జిల్లా ప్రతినిధి అంతోని:** భారత రాజ్యాంగం ఆమోదం పొంది 75 వ వసంతంలోకి అడిగిడిన చారిత్రక సందర్భన్ని పురస్కరించుకొని భారత స్వాతంత్ర సంగ్రామంలో గాని,భారత దేశ నిర్మాణంలో గాని భారత రాజ్యాంగ ఏర్పాటులో లేనటువంటి ఆర్.ఎస్. ఎస్, ప్రతినిధులు మోదీ,అమిత్ షాజోడి ఈ దేశాన్ని పరిపాలించడం మన దౌర్భా గ్యం. మనుధర్మ శాస్త్రాన్ని అమలు చేయాలని అత్యుత్సాహంతో,భారత రాజ్యాంగాన్ని అపహాస్యం చేయడానికి పార్లమెంట్లో అమిత్ షా మాట్లా డిన, అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యల ను దళిత సంఘాలు తీవ్రంగా ఖండించారు.అమిత్ షా బేషరతుగా ఈ దేశ ప్రజలకు,అంబేద్కర్ కు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.ఆల్వాల్ లోని బాబాసాహెబ్ డాక్ట ర్,బి.ఆర్.అంబేద్కర్,మహాత్మ జ్యోతిబాపూలే విగ్రహాల దగ్గర క్యాండిల్స్ వెలగించి, అంబేద్కర్ పై అనుచిత వాఖ్యాలు చేసిన అమిత్ షా దిష్టి బొమ్మను తగులపెట్టడం జరిగింది.అమిత్ షా, మోదీలకు వ్యతిరేకంగా నినాదా లు ఇవ్వడమైనది. ఈ కార్యక్రమంలో సి.యల్.యాదగిరి,కే.డి.రవేష్,జి.రాజ య్య, కే.జీ.రవి, యన్.శివశంకర్,బాల మల్లేష్,ఢిల్లీపరమేష్,గ్యారక్రిష్ణ,రాజురమేష్,ఆనంద్,గణేష్,చందర్,శ్రీనివాస్,సురేష్,గోపాల్,అజిజ్,గోపినాథ్,మల్లేష్,నరేందర్,నరసింహ, ఎల్లమయ్య,ఐలయ్య, తదితరులుపాల్గొన్నారు.

# ఆర్.పి.ల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తా మర్రి రాజశేఖర్ రెడ్డి



**మల్కాజ్గిరి జిల్లా డిసెంబర్ 19 మన వార్త జిల్లా ప్రతిని ధి అంతోని** :తెలంగాణ(ఏం ఈ పి ఏం ఏ)మెప్మా రిసోర్స్ పర్సన్స్ యూనియన్ ( సి.ఐ.టీ.యు) అల్వాల్ సర్కిల్ కమిటీ సభ్యులు (ఆర్.పి.లు) మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో కలిశారు.ఆర్.పి.లకు జీ.ఓ నెం.60 ప్రకారం వేతనాలు ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని,పెరుగుతున్న ధరాలకుఅనుగుణంగావేతనాలు పెంచాలని,ఉచిత జీవిత భీమా సౌకర్యం కల్పించాలని కోరుతూ సంస్థ ఎమ్మెల్యేకి వినతిపత్రంఅందజేశారుఎమ్మెల్యే మరి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.తెలంగాణ రాష్ట్రంలో పట్టణ పేదరిక నిర్మూలనా సంస్థ లో ఆర్.పి.లు గా కొనసాగుతున్న మహిళలకు విధులను కేటాయించడంలో ఉన్న శ్రద్ధ వారి జీతాలు పెంచడానికి నిధులు కేటాయించడంలో మాత్రం ప్రభుత్వాలు అలసత్వంప్రదర్శిస్తున్నాయని,ఎస్ హెచ్ జి, ఎస్ ఎల్ ఎఫ్, టీ ఎల్ ఎఫ్ టీ వీ ఎఫ్ లకు బుక్ కీపింగ్,మహిళలకు బ్యాంకు రుణాలుస్త్రీనిధి నుండి రుణాలుఇప్పించి ఆ రుణాలనుసకాలంలో చెల్లించేలా చూడటం, మహిళాభివృద్ధి స్వయం సహాయక సంఘాలను ఏర్పాటు చేయడం వంటి కార్యక్రమాల ద్వారా మహిళలు ఆర్థికంగా సామాజికంగా ఎదగడానికి ఎంతగానో కృషి చేస్తున్న ఆర్.పి.లు ప్రతి ప్రభుత్వ కార్యక్రమాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి లబ్ధి పొందేలా చేస్తున్నారు.మల్కాజిగిరి నియోజవర్గం తో పాటు రాష్ట్రంలోని ఆర్.పి. కోసం ప్రణాళిక బద్ధమైన పోరాటం చేస్తానని,ఇదివరకే పలుమార్లు వీరి సమస్యల పై సమీక్షించానని , ప్రస్తుతం జరుగుతున్న శాసనసభ సమావేశాల్లో కూడా ఆర్.పి.ల సమస్యలను ప్రభుత్వానికి తెలియజేసే ప్రయత్నం చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో సునీత, సంగీత, పార్వతి, రుక్మిణి, రేవతి, మాధవి తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వ ప్రైవేట్ రంగాల్లో ఉద్యోగాలు కల్పించడమే నా లక్ష్యం




**-వేములవాడలోని లైబ్రరీని, సెంట్రల్ లైబ్రరీ స్థాయికి తీసుకు వెళ్తా**

**-మిని స్టేడియాన్ని నిర్మించి నియోజకవర్గంలో క్రీడా అభివృద్ధికి తోడ్పడుతా**

**-వేములవాడలో పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ నరేందర్ రెడ్డి వ్యాఖ్యలు..**

**వేములవాడ డిసెంబర్ 19 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )**

వేములవాడలోని లైబ్రరీని సెంట్రల్ లైబ్రరీ స్థాయికి తీసుకు వెళ్లడంతో పాటు మిని స్టేడియాన్ని నిర్మించి యువతి యువకుల క్రీడాభివృద్ధికి తోడ్పడుతానని పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ నరేందర్ రెడ్డి హామీ ఇచ్చారు. వేములవాడ పట్టణంలో నియోజకవర్గ స్థాయి ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉస్మానియా యూనివర్సిటీ స్థాయిలో శాతవాహన యూనివర్సిటీ విద్య నైపుణ్యాలను పెంచూతామన్నారు. నిరుద్యోగ యువతి యువకులకు ప్రభుత్వ, ప్రవేట్ రంగాల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని యువతి యువకులు, పట్టభద్రుల ఓటర్లు పాల్గోన్నారు.

# అమిత్ షా దిష్టిబొమ్మ దగ్ధం అమిత్ షాను కేంద్రమంత్రిగా బర్తరఫ్ చేయాలని డిమాండ్



**-వేములవాడ డివిజన్ అంబేద్కర్ ప్రజా సంఘం నాయకులు..**

**వేములవాడ డిసెంబర్ 19 (మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్)** గురువారం రోజున వేములవాడ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద కేంద్ర మంత్రి అమిత్ షా దిష్టి బొమ్మను దగ్ధం చేసిన వేములవాడ డివిజన్ అంబేద్కర్ ప్రజా సంఘ నాయకులు. సోమవారం రోజున రాజ్య సభలో రాజ్యాంగంపై చర్చ జరుగుతున్న సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పైన చేసిన వ్యాఖ్యలకు నిరసనగా అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి, పూలమాలవేసి, అమిత్ షా దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజ్యసభలో అంబేద్కర్ ను స్మరించుకోవడం అమిత్ షాక్ ఇష్టం లేక అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేశారని, అంబేద్కర్ ను తలుచుకోవడం కంటే దేవుణ్ణి తలుచుకుంటే ఏడు జన్మల స్వర్గ ప్రాప్తి పొందుతారని అనడంలో వారి అహంకార ధోరణికి నిదర్శనం అన్నారు. దేశంలో జీవిస్తున్న ప్రతి ప్రాణికి రాజ్యాంగం ద్వారా హక్కులు కల్పించిన అంబేద్కర్ ను సబ్బండ వర్గాల ప్రజలు దేవుడిగా భావిస్తున్నారనే విషయం అమిత్ షాక్ తెలవకపోవడం వారి మూర?త్వంగా భావిస్తున్నామన్నారు. అమిత్ షా చేసిన వ్యాఖ్యలకు పార్లమెంట్ సాక్షిగా ముక్కు నేలకు రాసి క్షమాపణ చెప్పాలని వీరు డిమాండ్ చేశారు. నేటి సమాజం అంబేద్కర్ ప్రాముఖ్యతను తెలుసుకొని వారి ఆశయ సాధనకు కృషి చేస్తున్న పరిస్థితులను చూసి తట్టుకోలేకనే బిజెపి ప్రభుత్వం ఈ విధమైన అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నాయని వారు మండిపడ్డారు. జ్ఞానవంతమైన సమాజ నిర్మాణానికి బిజెపి పూర్తిగా వ్యతిరేకంగా చేస్తున్న కుట్రలను దేశము మొత్తం ఏకమై బిజెపి ప్రభుత్వాన్ని తరిమికొడతామన్నారు. ఈ కార్యక్రమంలో జింక శ్రీధర్, మూలే కిషోర్, బత్తుల కమలాకర్, లింగంపల్లి కిరణ్, రాగుల రాంప్రసాద్, నీరేటి ప్రసాద్, అక్కి సునీల్, నీరెటి శ్రీను, పిట్టల సతీష్, గుడిసె అరుణ్, నేదురి రాజు, గొంటి గణేష్, అలువాల అజయ్, దాసరి జగన్, పెగ్గర్ల రాజశేఖర్, అలువాల రాము తదితరులు పాల్గొన్నారు.

## శాసన సభ లో రేషన్ డీలర్ల సమస్యలపై ప్రస్తావించిన మర్రి రాజశేఖర్ రెడ్డి



**మల్కాజ్గిరి జిల్లా డిసెంబర్ 19 మన వార్త జిల్లా ప్రతినిధి అంతోని :**శాసనసభ సమావేశాల ప్రశ్నోత్తరాల సమయంలో రేషన్ డీలర్ల సమస్యలు,కి అందుతున్న కమిషన్ పెంపు మరియు సాంకేతిక అంశాలపై ప్రస్తావించిన మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిమాట్లాడుతూ. 1. రేషన్ డీలర్లకు క్వింటాల్ బియ్యానికి కేవలం 140 /- రూపాయల కమిషన్ మాత్రమే ప్రభుత్వం ద్వారా లభిస్తుందని దానిని 300 రూపాయలకు పెంచాలని 2. గోధుమలు క్వింటాలుకు 13 రూపాయల కమిషన్ కు బదులుగా 140 రూపాయలనుచెల్లించాలని3. కేవలం 55 శాతం రేషన్ కార్డు ఉన్నవారికే గోధుమల సరఫరా అందుతుందని4. ప్రభుత్వం ప్రకటించిన జి. ఓ ప్రకారం హమాలీ చార్జీలు ప్రభుత్వమే భరిస్తుందని చెప్పడం జరిగింది కానీ ప్రతి క్వింటాల్ బస్తాకు 16 రూపాయల చొప్పున రేషన్ డీలర్లే భరిస్తున్నారని5. సివిల్ సప్లై గోడౌన్ల నుండి షార్టేజ్ అండ్ లీకేజ్ సప్లై అనగా ప్రతి 50 కిలోల బస్తాలో 2 నుండి 3 కిలోల తక్కువ వ్యత్యాసం తో సరఫరా జరుగుతున్నదని, దానికి తోడు బియ్యం సరఫరా చేసే బస్తాల ( గన్నీ బ్యాగ్స్) బరువు అరకిలోకి పైగా 550గ్రాములు ఉండడంతో కాలి బస్తాల బరువును కూడా తూకంలో కలిపి సరఫరా జరగడం వలన రేషన్ డీలర్లు ఇబ్బంది పడుతున్నారని6. స్టేషనరీకి అండ్ మైంటెనెన్స్ క్రింద కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన విధంగా రేషన్ డీలర్లకు డబ్బులు అందజేయలేదని అన్నారు.7. బియ్యం సరఫరా చేసే గన్ని బ్యాగ్స్ బదులుగా తక్కువ బరువుతో ఉండి కాలుష్య రహితంగా ఉండే ఈకో- ఫ్రెండ్లీ బ్యాగ్స్ ద్వారా సరఫరా చేయాలని కోరారు. 8. ఐరిస్ కెమెరాలు కంటి ఆపరేషన్ చేసుకున్న వారిని గుర్తించలేక పోతున్నాయని, అలాంటి వారికి వారి కుటుంబంలోని మరి వ్యక్తికి థర్డ్ పార్టీ ఐడెంటిఫికేషన్ ఇవ్వాలని9. కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో పొందుపరచిన విధంగా రేషన్ డీలర్ల కమిషన్ 5000 రూపాయలు పెంచాలని కోరారు. 10. రేషన్ డీలర్లకు ఇవ్వనున్న బకాయి డబ్బులు కూడా ప్రభుత్వం వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు.

# ధర్నాకు వెలుతున్న నాయకుల అరెస్టు



**జహీరాబాద్, డిసెంబర్ 19 (మన వార్తా):** హైదారాబాద్ నగరంలో జరిగే గొల్ల కురుమల ధర్నాకు వెలుతున్న నాయకులను జహీరాబాద్ పోలీసులు అరెస్టు చేశారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు తట్టు నారాయణ, యువ నాయకులు రాజా రమేష్ లను ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. అనంతరం సొంత పూచీకత్తుపై అరెస్టయిన వారిని విడుదల చేశారు.

## అంబేద్కర్ నీ అవమానపరిచిన అమిత్ షా పైన కేసు నమోదు చేయాలి



**–ఏబీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మంద నరేష్...**

**హనుమకొండ జిల్లా డిసెంబర్ 19(మనవార్తప్రతినిధి కొడెపాక(శ్రీకాంత్):**ప్రపంచ మేధావి భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై భారతదేశ హోం శాఖ మంత్రి అమిత్ షా అంబేద్కర్ పై అనుచిత వాక్యాలు చేయడాన్ని ఖండిస్తూ కాకతీయ యూనివర్సిటీ గ్రంధాలయం దగ్గర ఏబీఎస్ఎఫ్ ఆధ్వర్యంలో అమితాషా చిత్రపటలను దహనం చేయడం జరిగింది భారత రాజ్యాంగ పరిధిలో జరిగిన ఎన్నికలలో గెలిచి రాజ్యాంగంపై ప్రమాణం చేసి రాజ్యాంగానికి కట్టుబడి ఉంటా అని చెప్పి ఈరోజు ప్రపంచం మేధావిని అవమానపరచడం సిగ్గుచేటు, భారత రాజ్యాంగం ద్వారా ఎన్నుకోబడ్డ అమిత్ షా భారత దేశ ప్రజలకు క్షమాపణ చెప్పి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తున్నమని మంద నరేష్ అన్నారు అంబేద్కర్ భారత రాజ్యాంగము రాయడం వాళ్లే అమితాషా మంత్రి అయ్యాడని మంద నరేష్ అన్నారు అమితాషా పార్లమెంట్ సాక్షిగా అంబేద్కర్ గారినీ అవమాన పరిచ్చినందుకు బహిరంగాను క్షమాపణలు చెప్పకపోతే జిల్లాలో పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తాం అని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఏబీఎస్ఎఫ్ కెయు అధ్యక్షులు దూడపాక నరేందర్ నాయకులు అజయ్ రవి కిరణ్ సాయి వెంకటేష్ చంటి శివ చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## 55 ఎకరాల ప్రభుత్వ భూమి కబ్జా పై సీఎం రేవంత్ రెడ్డి కి వినతి పత్రం



**మల్కాజ్గిరి జిల్లా డిసెంబర్ 19 మన వార్త జిల్లా ప్రతినిధి అంతోని** : అల్వాల్ సర్కిల్ పరిధిలోని మచ్చ బొల్లారం డివిజన్ ఏడు కాలనీలు గ్రీన్ లాండ్స్ కాలనీ,గంగా అవెన్యూ, శ్రీనివాస కాలనీ సాన్వి ప్రైడ్ హోమ్స్ ఎం.ఈ.ఎస్ కాలనీ.ఎం. హెచ్.ఆర్. కాలనీలు ఏదురు తీవ్రమైన స్టార్మ్ వాటర్ డ్రైన్ సమస్యను పరిష్కరించాలని.మెట్రో రైలు ప్రాజెక్టు మల్కాజిగిరి ప్రజలు అందుబాటులో లేక ప్రజలు ఇబ్బంది పడుతున్న విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు.ప్యారడైజ్ నుండి కండ్లకోయ వరకు 22 కిలోమీటర్లు తార్నాక నుండి కీసర వరకు 20 కిలోమీటర్లుబోయిన్ పల్లి నుండి గండి మైసమ్మ వరకు 21 కిలోమీటర్లు జె బి ఎస్ నుండి శామీర్ పేట్ వరకు 22 కిలోమీటర్ల మెట్రో రైల్ కనెక్టివిటీ ని మల్కాజిగిరి ప్రజల రవాణ సౌకర్యం కోసం అందుబాటులోకి తేవాలని.మచ్చ బొల్లారం జోన్నబండలోని 582%డ%583 సర్వే నెంబర్లలోని 55 ఎకరాల ప్రభుత్వ భూమి కబ్జాలకుగురవుతుందని,పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితంలేదని అక్కడ 50 ఏళ్ళ నుండి నివసిస్తున్న పేద వడ్డెర కులస్తులకు న్యాయం జరిగేలా చొరవ తీసుకోవాలని.మల్కాజిగిరి నియోజకవర్గ సమస్యల పై ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు.

# కేశవపట్నంలో మహా పడిపూజ..



**శంకరపట్నం:డిసెంబర్ 19( మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**

శంకరపట్నం మండలం కేశవపట్నం గ్రామంలో గురువారం మహా పడిపూజ నిర్వహించారు.మండలంలోని వంకాయగూడెం అయ్యప్ప దేవాలయం అర్చకులు సుమన్ శాస్త్రి, గురుస్వామి , చింతం సత్యనారాయణ సమక్షంలో మహా పడిపూజ కార్యక్రమం జరిగింది. కేశవపట్నం గ్రామానికి చెందిన కొండపాక నరేష్ గ్రామ పడిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు.

## కిట్స్ వరంగల్ ఎన్ఎస్ఎస్ క్లబ్ సాక్ విద్యార్థులు నిర్వహించిన 7 రోజుల ప్రత్యేక శిబిరం




**–పర్యావరణం మరియు సమాజ సేవకు ప్రధానంగా మద్దతు...**

**హసన్ పర్తి డిసెంబర్19(మనవార్తప్రతినిధి కొడెపాక(శ్రీకాంత్):** కాకతీయ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (కిట్స్ వరంగల్) విద్యా సంస్థలోని స్టూడెంట్ యాక్టివిటీ సెంటర్ (సాక్) ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ క్లబ్ ఏడు రోజుల ప్రత్యేక శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించింది. ఈ శిబిరం ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కె. అశోక రెడ్డి ఆధ్వర్యంలో, విద్యార్థుల్లో పర్యావరణ అవగాహన మరియు సామాజిక బాధ్యతను పెంపొందించడం లక్ష్యంగా నిర్వహించబడింది అని సగర్వంగా తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ముఖ్య అతిథి ప్రొఫెసర్ ఈసం నారాయణ, కాకతీయ విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ లాంచనంగా ప్రారంభించారు. కార్యక్రమంలో డాక్టర్ ఎం. శ్రీలత, డీన్ ఆఫ్ స్టూడెంట్ అఫైర్స్, శ్రీ ఎం. నరసింహారావు, అసోసియేట్ డీన్ ఆఫ్ స్టూడెంట్ అఫైర్స్, డాక్టర్ చి. సతీష్ చంద్ర, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్, మరియు ఇతర ఫ్యాకల్టీ సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం యొక్క ప్రధాన ఆకర్షణ గునిపర్తి గ్రామం పరిసర ప్రాంతాల్లో పెద్ద ఎత్తున చెట్ల నాటివ్వడం జరిగింది. ఈ సందర్భంగా, ముఖ్య అతిథి ప్రొ ఈసం నారాయణ మాట్లాడుతు చెట్ల పెంపకం పర్యావరణ సమస్యలను ఎదుర్కొవడంలో కీలకమని మరియు విద్యార్థులు పర్యావరణ పరిరక్షణలో చురుకుగా పాల్గొనాలని సూచించారు. ఈ సంధర్భంగా ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కె. అశోక రెడ్డి మాట్లాడుతు టీమ్ విజయాన్ని అభినందిస్తూ, ఈ కార్యక్రమం పర్యావరణానికి మేలు చేయడమే కాకుండా, మా విద్యార్థులలో బాధ్యతగల ప్రవర్తనను నూరిపోస్తుంది. ఇది సమగ్ర విద్యకు అనువైన అంశం, అని కూడా అన్నారు. ఈ 7-రోజుల ప్రత్యేక శిబిరం ఎన్ఎస్ఎస్ క్లబ్ సాక్ యొక్క శాశ్వత అభివృద్ధి మరియు సామాజిక సంక్షేమం పట్ల అంకితభావాన్ని హైలైట్ చేస్తూ, భవిష్యత్ కార్యక్రమాలకు మంచి ఉదాహరణగా నిలిచింది. గునిపర్తి గ్రామ ఆలయ కమిటీ చైర్మన్ రాజేశ్వర్ రెడ్డి మరియు వైస్ చైర్మన్ సారంగపాణి విద్యార్థుల కృషిని అభినందిస్తూ, ఈ కార్యక్రమానికి తమ మద్దతును అందించారు. శిబిరంలో స్వచ్ఛ భారత్ డ్రైవ్, అవగాహన కార్యక్రమాలు, మరియు సాంస్కృతిక కార్యక్రమాలు కూడా నిర్వహించబడ్డాయి. ఇవి కళాశాల మరియు సమాజం మధ్య బంధాన్ని బలోపేతం చేశాయి అని సగర్వంగా తెలిపారు. డాక్టర్ ఇంద్రసేన రెడ్డి, లైబ్రేరియన్, మరియు డాక్టర్ డి ప్రభాకరా చారి, అసోసియేట్ ప్రొఫెసర్, గుజ్జునూరి మనోహర్, ఎన్ఎస్ఎస్ విద్యార్థి నాయకుడి నాయకత్వంలో ఎన్ఎస్ఎస్ టీమ్ కృషిని ప్రశంసించారు. వారు పర్యావరణం మరియు సామాజిక కారణాల పట్ల విద్యార్థుల అంకితభావాన్ని మెచ్చుకున్నారు.

# అనుమతులు లేని రియల్ ఎస్టేట్ ల పై చర్యలు తీసుకోండి




**–జైపూర్ తహసిల్దార్ వనజ రెడ్డికి వినతి పత్రం సమర్పించిన బహుజన్ సమాజ్ పార్టీ చెన్నూరు నియోజకవర్గ అధ్యక్షులు ముల్కల్ల రాజేంద్రప్రసాద్...**

**మంచిర్యాల్ డిసెంబర్ 20 ( మన వార్త ప్రతినిధి)**

జైపూర్ మండలంలో పుట్టగొడుగుల పుట్టుకొచ్చిన అక్రమ వెంచర్లపై చర్యలు తీసుకోవాలని జైపూర్ మండల తహసిల్దార్ వనజ రెడ్డికి వినతి పత్రం సమర్పించిన బహుజన్ సమాజ్ పార్టీ చెన్నూరు నియోజకవర్గ అధ్యక్షులు ముల్కల్ల రాజేంద్రప్రసాద్. %ఐబ్రూ% లేకుండా నాలా కన్వెన్షన్ చేయకుండా వ్యవసాయ భూములను అక్రమ లేఅవుట్లు చేస్తూ గజాల్లో అమ్ముతూ లక్షల్లో అర్జిస్తూ రైతులను కొనుగోలుదారులను మోసం చేస్తున్నారని రాజేంద్రప్రసాద్ అన్నారు. తహసిల్దార్ కార్యాలయంలో వ్యవసాయ భూములను గుంటలు ఎకరాల్లో రిజిస్ట్రేషన్ చేయాల్సి ఉండగా రియల్ ఎస్టేట్ వ్యాపారులు గజాలలో రిజిస్ట్రేషన్ చేస్తున్నారన్నారు. అనుమతులు లేని అక్రమ వెంచర్లపై చర్యలు తీసుకోవాలని ముల్కల్ల రాజేంద్రప్రసాద్ అన్నారు. జైపూర్ మండల తహసిల్దార్ అక్రమ వెంచర్లు అక్రమ రిజిస్ట్రేషన్ లపై చర్యలు తీసుకోని ఎడల జిల్లా కలెక్టర్ మరియు సిఎస్ దృష్టికి తీసుకుపోతానన్నరు.

# ఖబడ్దార్ గంగుల కమలాకర్...



**–విద్యార్థి దశ నుండి మంత్రిదాకా అధికారం ఉన్నా లేకున్నా ఒకే పార్టీలో ఉన్న వ్యక్తి పొన్నం ప్రభాకర్ గౌడ్..**

**–యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు అంబాల శ్రీకాంత్..**

**ఎల్కతుర్తి డిసెంబర్ 19 మన వార్త ప్రతినిధి అడ్డూరి అనిల్**

ఎల్కతుర్తి మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు అంబాల శ్రీకాంత్ మాట్లాడుతూ అవినీతిని కప్పిపుచ్చుకోవడం కోసము పూటకో పార్టీ మారే వ్యక్తి గంగుల కమలాకర్ పొన్నం ప్రభాకర్ గౌడ్ ను విమర్శించే అంత స్థాయి కాదని అన్నారు. విద్యార్థి నాయకునిగా మొదలైనటువంటి రాజకీయ ప్రస్తావన ఓ పార్టీని నమ్ముకుని అంచలంచెలుగా ఎదుగుతూ కరీంనగర్ ప్రజల ఆశీర్వాదంతో పార్లమెంట్ సభ్యుడుగా గెలుపొందారు అని తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో అధికారం పార్టీలో ఉన్నా కూడా అప్పటి ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డిని సైతం లెక్కచేయకుండా ఆంధ్ర పెత్తందారుల చేతిలో పార్లమెంట్ లో పెప్పర్స్ పే దాడులకు గురై ప్రాణాలను సైతం లెక్కచేయకుండా తెలంగాణ వచ్చుడో చచ్చుడో అనే నినాదంతో పార్లమెంట్లో గళం విప్పి అధిష్టానొప్పించి స్వరాష్ట్ర తెలంగాణ రావడంలో కృషి చేసిన వ్యక్తి పొన్నం ప్రభాకర్ గౌడ్ అని అన్నారు పొన్నం ప్రభాకర్ గౌడ్ హుస్నాబాద్ ప్రజల కోరిక మేరకు హుస్నాబాద్ నియోజకవర్గ నుండి ఎమ్మెల్యే అభ్యర్థిగా నిలబడి 19000 ఓట్ల మెజార్టీతో గెలుపొంది నేడు హుస్నాబాద్ ప్రజలు ఆశీర్వదించి మంత్రి చేశారని రాష్ట్రంలోనే హుస్నాబాద్ సస్యశ్యామలం చేయడం కోసం కంకణం కట్టుకున్నారని గత ప్రభుత్వంలో ఉన్నటువంటి పెండింగ్ పనులను సంవత్సర కాలంలోనే నిధులు మంజూరు చేసిన వ్యక్తి పొన్నం ప్రభాకర్ గౌడ్ అని అన్నారు. బీసీ నాయకుడు మంత్రి పదవిలో ఉండడం బి ఆర్ ఎస్ వెలమ దొరలకు ఇష్టం లేక బీసీ నాయకులతోనే విమర్శలు చేయించడం సరికాదని అభివృద్ధి లక్ష్యంగా దూసుకుపోతున్నటువంటి రాష్ట్ర బీసీ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ లాంటి వ్యక్తిని పట్టుకొని విమర్శించడం సరికాదని ఇంకోసారి మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ను విమర్శించినట్లయితే తగిన మూల్యం చెల్లించుకోవలసి వస్తుందని హెచ్చరించారు. అక్రమంగా సంపాదించినటువంటి సొమ్మును కాపాడుకోవడం కోసం పూటకో పార్టీ మారి గతంలో అధికారాన్ని అడ్డం పెట్టుకొని గ్రానైట్ కోరీలలో నచ్చిన విధంగా పర్మిషన్లు తీసుకొని ప్రభుత్వానికి చెల్లించే ఆదాయాన్ని కట్టినట్టువంటి వ్యక్తి కమలాకర్ అని మరోసారి రాష్ట్ర బీసీ మరియు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ను విమర్శించినట్లయితే హుస్నాబాద్ ప్రజలే బుద్ధి చెప్పే రోజులు వస్తాయని పద్ధతి మానుకొని రాష్ట్రానికి ప్రజలు కావలసిన వాటిలో సూచనలు ఇస్తే బాగుంటుందన్నారు.

## ఎస్సీ ఏకసభ్య కమిషన్ డాక్టర్ జస్టిస్ షమీం అక్తర్ కి వినతి పత్రం అందించిన హసన్పర్తి ఎంజిఎఫ్ కమిటీ



**హనుమకొండ జిల్లా డిసెంబర్19(మనవార్తప్రతినిధి కొడెపాక(శ్రీకాంత్):**హనుమకొండ జిల్లా కలెక్టర్ ఆఫీసు కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ కోసం నియమించబడిన రిటైర్డ్ జస్టిస్ షమీమ్ అక్తర్ కమిటీకి ఎస్సీ వర్గీకరణ జనాభా తమాషా ప్రకారం వర్గీకరణ చేసి మాదిగ మాదిగ ఉపకులాల కు విద్యా ఉద్యోగం రాజకీయ రంగాలలో అవకాశాలు వచ్చేలా వర్గీకరణ చేయాలని ఏబిసిడి వర్గీకరణ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి చంద్ర చూడ్ జడ్జిమెంట్ ఆధారంగా ఎస్సీల జనాభా తమాషా ప్రకారం వర్గీకరణ చేయాలని హసన్పర్తి మండల (ఎంజీఎఫ్) మాదిగ జర్నలిస్టు ఫోరం కమిటీ సభ్యులు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎం జి ఎఫ్ గౌరవ అధ్యక్షులు రాజరపు బిక్షపతి అధ్యక్షులు సందెల రాజు ఉపాధ్యక్షులు రేణిగుంట్ల దుర్గ ప్రసాద్ సహాయ కార్యదర్శి కోడెపాక శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ నామస్మరణ తప్పేమిటి

**–అమిత్ షా అంబేద్కర్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలి..**

**–అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షుడు సుధీర్ ...**

**శంకరపట్నం:డిసెంబర్ 19(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**

నిండు పార్లమెంట్ లో కేంద్ర మంత్రి అమిత్ షా అంబేద్కర్ పై చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ శంకరపట్నం మండల కేంద్రంలోని కేశవపట్నంలోని అంబేద్కర్ విగ్రహానికి గురువారం ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు ఎల్కపల్లి సుధీర్ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. అంబేద్కర్,అంబేద్కర్ అనడం ఒక వ్యసనం అయిందని ఇంతలా అంబేద్కర్ అంబేద్కర్ అనడంకు బదులు భగవంతున్ని స్మరిస్తే స్వర్గలోక ప్రాప్తి పొందుతారని “అమిత్ షా మాట్లాడడం అంబేద్కర్ వాదులను తీవ్ర మనస్థాపానికి గురి చేస్తుందని, ఈ వాక్యాలు దేశ ప్రజల మనోభావాలను దెబ్బతీసేలా ఉన్నాయని సంఘం మండల అధ్యక్షుడు ఎల్కపెల్లి సుధీర్ అన్నారు. భారత రాజ్యాంగాన్ని రచించడంలో అహర్నిశలు కృషి చేసి 2 సంవత్సరాల 11నెలల 18 రోజులు వివిధ దేశాల రాజ్యాంగాలను అధ్యయనం చేసి భారత దేశ ఆర్థిక సామాజిక సాంస్కృతిక స్థితిగతులకు అనుగుణంగా మన రాజ్యాంగాన్ని మన భారత దేశానికి అందించిన గొప్ప మహనీయుడు అంబేద్కర్ నామస్మరణ చేయడం తప్పేమిటని సుధీర్ ప్రశ్నించారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని అనుసరించి దేశ పాలన కొనసాగుతుందని సుధీర్ గుర్తుచేశారు. అమిత్ షా చేసిన వాక్యాలను వెనక్కి తీసుకోవాలని సుదీర్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గరిగే ప్రభాకర్, కొరిమి వెంకటస్వామి, కత్తెరమళ్ళ కిరణ్, లక్ష్మయ్య, బూర్ల మొగిలి, అంబేద్కర్ వాదులు,మండల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# లక్షెటిపేట లో ముందస్తు అరెస్ట్




**లక్షెట్టిపేట (మన వార్త రిపోర్టర్ మధు చారి)** ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా మాల మహానాడు రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు ఈరోజు తెలంగాణ అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి వెళ్లకుండా లక్షెట్టిపేట మండలం లో ముందస్తుగా,అక్రమ అరెస్ట్ చేసి లక్షెట్టిపేట పోలీస్ స్టేషన్ కు అక్రమంగా తరలించడం జరిగింది . అరెస్ట్ అయినా వాళ్ళలో మాల మహానాడు మండల అధ్యక్షులు గారిసే రవీందర్, టౌన్ అధ్యక్షులు పెండం రాజన్న, జిల్లా నాయకులు దొంత నర్సయ్య, మాజీ సర్పంచులు మలెం చిన్నయ్య, మినుముల శాంతికుమార్ యూత్ నాయకులు తోగారి రాజు, బైరం రవి తెలంగాణ వ్యాప్తంగా అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండించారు.

# కళ్లకు గంతలు కట్టుకొని దళిత సంఘాలు నిరసన



**గంభీరావుపేట,డిసెంబర్ 19 మన వార్త ప్రతినిధి**
భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై అమిత్ షా చేసిన కించపరిచే వ్యాఖ్యలకు నిరసిస్తూ దళిత సంఘాల నాయకులు గురువారం కళ్లకు గంతలు కట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. గంభీరావుపేట మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి ముందుగా పూలమాలలు వేసి అమిషా అనుచిత వ్యాఖ్యలు నిరసిస్తూ కళ్లకు నల్ల బ్యాడ్జీలు ధరించి ఆందోళన వ్యక్తం చేశారు. అత్యున్నత దేశ పార్లమెంటులో కేంద్ర హెూం శాఖ మంత్రిగా ఉన్న అమిత్ షా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి పట్ల అనుచిత వ్యాఖ్యలు చేయడం విచారకరమన్నారు. బాధ్యతాయుతమైన పదవిలో ఉండి అమిత్ షా వ్యాఖ్యలు చేయడం దురదృష్టకరమని జిల్లా మాల మహానాడు అధికార ప్రతినిధి మల్యాల రాజ్వీర్ అన్నారు. నిండు పార్లమెంటు సభలో అంబేద్కర్ ను నాలుగు సార్లు వ్యంగంగా మాట్లాడడం అమిత్ షా అవివేకానికి నిదర్శనం అన్నారు. ప్రజలందరి మనోభావాలు దెబ్బతినే విధంగా మాట్లాడిన అమిత్ షా పై ప్రధాని మోడీకి ఎంత మాత్రం చిత్తశుద్ధి ఉన్నా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు, రాజ్యాంగం పై విమర్శలు చేసినందుకు దేశద్రోహం కేసు నమోదు చేసి అమిత్ షాను క్యాబినెట్ నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. అనంతరం అమీషాపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దోసల ఉపేందర్. బిఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షుడు పాపాగారి వెంకటస్వామి గౌడ్, మాజీ ఎంపీటీసీ ఎగదండి స్వామి, బండ రమేష్, దోసల శంకర్, బాలయ్య, బండ నవీన్, పిట్ల రఘు, టేకుమల నరేష్, తోలేటి సుదర్శన్, ఎగదండి రవి, బంటు నరసయ్య లతోపాటు పలువు పాల్గొన్నారు.

# ఇసుక క్వారీ నిర్వహణకు పిసా గ్రామ సభ ఆమోదం



**వాజేడు డిసెంబర్ 19 మనవార్త**
ములుగు జిల్లాలోని వాజేడు మండలంలో చెరుకూరు గ్రామపంచాయతీలో పిసా గ్రామ సభ మండల పంచాయతీ శ్రీకాంత్ నాయుడు అధికారి అధ్యక్షతన నిర్వహించారు.గ్రామపంచాయి తి లో 501 గిరిజన ఓటర్లు ఉండగా గ్రామసభలో ఇసుక క్వారీ ని సభలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.పూర్తి స్థాయి కోరం ఉందని అధికారులు ప్రకటించారు.చేతులెత్తి క్వారిని అమోదించారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ విజయ,ఎంపిఓ శ్రీకాంత్ నాయుడు,ఇంచార్జి పంచాయతీ సెక్రటరీ, హాజరయ్యారు.

# ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసెంబర్ 19 (మన వార్త ప్రతినిధి)**
సుజాతనగర్జి ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలను సుజాతనగర్ మండలంలోని నాయకుల గూడెం గ్రామంలో బుధవారం జరిగింది క్రిస్మస్ ముచ్చట్లు క్రీస్తుకు చప్పట్లు సుజాతనగర్ గారి బైబిల్ మిషన్ నిధి సహాయం నందు జరిగింది ఈ కార్యక్రమానికి పాస్టర్ వై రాజశేఖర్ జ్యోతి శేఖర్ ఆహ్వానించారుముఖ్య ప్రసంగికులు జాన్ క్రీస్తు దాసు బేతంపూడి వరప్రసాద్ సరిల్లా రాజు సంఘం పెద్దలు సంఘస్తులు గ్రామ పెద్దలు కుమారి హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

# ముందస్తు అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు..



**ఇల్లంతకుంట డిసెంబర్: 19 ( మన వార్త ప్రతినిధి బొంగోని రాజు )**
ఎస్సీ వర్గీకరణను అమలు చేస్తే సహించేది లేదని మాల మహానాడు మండల అధ్యక్షుడు ఎలుక రామ స్వామి హెచ్చరించారు.రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణను అమలుచేయనున్న సందర్భంగా దీనికి నిరసనగా గురువారం మాలలతో అసెంబ్లీ ముట్టడికి బయలుదేరుతున్న సందర్భంగా పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారు.ఈ సందర్భంగా రామస్వామి మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణపై సూచన మాత్రమే చేసిందని,వర్గీకరణ చేపట్టాలని తీర్పులో వెల్లడించలేదన్నారు.ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా పార్లమెంటులో చట్టం చేయాలని డిమాండ్ చేస్తున్నట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా నాయకులు మామిడి సంజీవ్,బట్టి చంద్రమౌళి,మామిడి రాజేల్లం తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా దివంగత మాజీ మంత్రి పాటి రాజంకు నివాళి



**గంభీరావుపేట, డిసెంబర్ 19 మన వార్త ప్రతినిధి**
ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యాశాఖ మంత్రి దివంగత పాటీ రాజంకు గురువారం ఘనంగా నివాళులు అర్పించారు. పాటి రాజం 31 వ వర్ధంతి పురస్కరించుకొని గంభీరావుపేట మండల కేంద్రంలోని పాటి రాజం విగ్రహానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మంత్రిగా ఆయన చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి లక్ష్మణ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హమీద్, దళిత సంఘ నాయకులు మల్యాల రాజ్వీర్, ఎగదండి స్వామి, దోశల శంకర్, బండ రమేష్, మాజీ సర్పంచ్ అక్క పల్లి బాలయ్య, రాష్ట్ర బీసీ రాజ్యాధికార సమితి నాయకులు బాలకృష్ణ లతోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# ఖాళీ బిందెలతో నిరసన...



**శాయంపేట మన వార్త(డిసెంబర్ 19)**
మండల కేంద్రంలోని ఆరవ వార్డులో గత మూడు నెలలుగా త్రాగునీరు లేక ఇబ్బందులు పడుతున్నామని మహిళలు గురువారం మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఎదుట ఖాళీ బిందెలతో నిరసన తెలిపారు. త్రాగునీరు రావడంలేదని అధికారులను అడిగితే మోటారు కాలిపోయిందని చెబుతున్నారని అన్నారు. కాలిపోయి మూడు నెలలు అవుతున్న అధికారులు పట్టించుకోవడంలేదని ఆరోపించారు. గ్రామ కార్యదర్శి దృష్టికి తీసుకెళ్లినప్పటికీ పట్టించుకోకుండా కాలయాపన చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇబ్బందులు ఉన్నాయని చెప్పినప్పటికీ కనీసం కన్నెత్తి చూడకుండా గ్రామ కార్యదర్శి వ్యవహరిస్తున్నారని తెలిపారు. త్రాగునీరు కోసం బావులను ఆశ్రయించవలసి వస్తున్నదని, వాటి ఫలితంగా రోగాల బారిన పడే అవకాశం ఉన్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కార్యదర్శి పై చర్యలు తీసుకొని మంచినీటి సౌకర్యం కల్పించాలని ఎంపీడీవో కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో రాజశేఖర్, గీత, రాజమ్మ, సంధ్యారాణి, నీలమ్మ, సునీత, రజిత, లక్ష్మి, తదితర మహిళలు పాల్గొన్నారు.

# డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో నిరసన...



**శాయంపేట మన వార్త (డిసెంబర్ 19)**భారత రాజ్యాంగం, అంబేద్కర్ పై అనుచిత వాక్యాలు చేసిన కేంద్రమంత్రి అమిత్ షా దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి డి. తిరుపతి డిమాండ్ చేశారు.అమిత్ షా వ్యాఖ్యలకు నిరసిస్తూ శాయంపేట అంబేద్కర్ విగ్రహం దగ్గర డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడారు. దేశ ప్రజలకు జీవించడానికి కావలసినటువంటి జీవించే హక్కు, స్వేచ్ఛ, సమానత్వం,సౌభ్రాతృత్వం,సామాజిక న్యాయం ఇలా అనేక రకాలైన ప్రజాస్వామిక విలువలను అందించిన మహనీయుడు అంబేద్కర్ ని "స్మరించడం" ఏ నేరం కిందికి వస్తుందో అమిత్ షా రుజువు చేయాలన్నారు.అంబేద్కర్ శాస్త్రీయమైన ఆలోచన లను అమలు చేయకుండా అశాస్త్రీయమైన మనువాద భావజాలాన్ని పదేపదే పార్లమెంట్ లో ప్రస్తావించడం అమిత్ షా అనాగరికమైన ఆలోచనలకు నిదర్శనం అన్నారు.అంబేద్కర్ ప్రచురణలను పదేళ్లు గా ముద్రించకుండా కేంద్ర ప్రభుత్వం చేస్తున్న నిర్లక్ష్యమే అంబేద్కర్ పట్ల వాళ్లకు ఉన్న అక్కసుకు నిదర్శనం అన్నారు. అంబేద్కర్ భావజాలాన్ని అంబేద్కర్ ఆలోచనలను విస్తరింప చేయాలనే చిత్తశుద్ధి ఈ పాలకులకు ఉంటే ఏ మేరకు అంబేద్కర్ పేరు పైన పథకాలను తీసుకొచ్చారో, ఎన్నిసార్లు అంబేద్కర్ గురించి పార్లమెంట్ లో ప్రస్తావించారో ఈ దేశ ప్రజల ముందు ఉంచాలని డిమాండ్ చేశారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని కనుమరుగు చేయడంలో భాగంగానే అమిత్ షా ఈ వ్యాఖ్యలు చేసినట్లుగా పౌర సమాజం భావిస్తుందన్నారు.తక్షణమే అమిత్ షాను కేంద్ర మంత్రివర్గం నుండి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి ఓ. చిరంజీవి, మండల ఉపాధ్యక్షులు పల్లె బోయిన అభి, సహాయ కార్యదర్శి దాసరి ఉమేష్ లు పాల్గొన్నారు.

# ఏబిసిడి వర్గీకరణ లక్ష్యం...



**-ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవింద నరేష్, జాతీయ నాయకులు మంద కుమార్, రాష్ట్ర జిల్లా అధ్యక్షులు గద్దల సుకుమార్ ...**
**-ఎస్సీ వర్గీకరణ జనాభా ప్రతిపదిక ప్రకారం చేయాలని వినతి అందజేశారు ఎల్కతుర్తి ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు ఈర రమేష్, ప్రధాన కార్యదర్శి** అడ్డూరి అనిల్, కార్యదర్శి సురేష్, జిల్లా నాయకులు అడ్డూరి శ్రీకాంత్.ఎల్కతుర్తి డిసెంబర్ 16 మన వార్త ప్రతినిధి అడ్డూరి అనిల్ హనుమకొండ జిల్లా కలెక్టర్ ఆఫీసు కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ కోసం నియమించబడిన రిటైర్డ్ జస్టిస్ షమీమ్ అక్తర్ కమిటీకి ఎస్సీ వర్గీకరణ జనాభా తమాషా ప్రకారం వర్గీకరణ చేసి మాదిగ మాదిగ ఉపకులాల కు విద్యా ఉద్యోగం రాజకీయ రంగాలలో అవకాశాలు వచ్చేలా వర్గీకరణ చేయాలని ఏబిసిడి వర్గీకరణ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి చంద్ర చూడ్ జడ్జిమెంట్ ఆధారంగా ఎస్సీల జనాభా తమాషా ప్రకారం వర్గీకరణ చేయాలని వినతి పత్రం అందజేశారు. ఎల్కతుర్తి మండల ఎమ్మార్పీఎస్ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఏజెన్సీలో ఆదివాసి చట్టాలను గిరిజనేతులకు తాకట్టు పెడుతున్న తహసీల్దార్ ను వెంటనే సస్పెండ్ చేయాలి



**-రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి దొర....**
**వెంకటాపురం డిసెంబర్ 19 మామవార్త**
జిఎస్పి ఆధ్వర్యంలో కొమరం భీమ్ కాలనీ ఆదివాసులు రిలే నిరాహార దీక్షలు గురువారం నాటికి నాలుగో రోజు జిఎస్పి రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి దొర ప్రారంభించి మాట్లాడుతూ ఆదివాసి చట్టాలను గిరిజనేతులకు తాకట్టు పెడుతున్న ములుగు జిల్లా వెంకటాపురం తాసిల్దారును తక్షణమే సస్పెండ్ చేయాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.ఏజెన్సీ ప్రాంతమైన వెంకటాపురం మండల కేంద్రంలో ప్రభుత్వ భూములు పై అక్రమ బవులంతస్తులు నిర్మిస్తుంటే గిరిజనేతరులపై 145 సెక్షన్ ఎందుకు ఈంచలేదని ఆయన మండిపడ్డారు.గత 20 సంవత్సరాల నుండి ఆదివాసీలు సాగులో ఉన్న భూములకు ఎలా 145 సెక్షన్ ఎలా పెడతారు అని ఆయన మండిపడ్డారు ఏజెన్సీ ప్రాంతమైన ఐదో షెడ్యూల్ భూభాగంలో పనిచేస్తున్న గిరిజనేచర్లను తక్షణమే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తున్నాం ఏజెన్సీ ప్రాంతమైన వెంకటాపురం మండల కేంద్రంలో బడా గిరిజనేతరుడు అక్రమ భవులంతస్తులు నిర్మిస్తుంటే అధికారులు నిదురపోతున్నారా మాకు సమాధానం చెప్పాలని ఆయన ప్రశ్నించారు. ఆదివాసీల ఓట్లతోని గెలిచిన ఆదివాసి ఎమ్మెల్యేలు కూడా నాలుగు రోజుల నుండి దీక్షలు చేస్తున్నప్పటికీ కూడా ఎటువంటి స్పందన లేకపోవడం బాధాకరంగా ఉన్నదని ఆయన అన్నారు. ఆదివాసీలపై కేసులు పెట్టడమే ఈ ప్రభుత్వ లక్ష్యమా లేదంటే ఆదివాసీలతోనే దండయాత్ర కూడా సిద్ధమని త్వరలోనే వెంకటపురం మండల కేంద్రాన్ని బందు పిలుపు ఇస్తామని ఆయన హెచ్చరించారు.మేము ఎలాంటి కేసులు కైనా తెగించైనా ఆదివాసి ఉద్యమాన్ని ఆదివాసులను కాపాడుకుంటామని ఆయన అన్నారు 1/70 చట్టాన్ని ఈ రెవిన్యూ అధికారులు ఎందుకు అమలు చేయడం లేదని ముక్తకంఠంతో మండిపడ్డారు. వలస గిరిజనేతర్లను గో బ్యాక్ అని ఆయన మండిపడ్డారు. ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసీల స్థితిగతులను ములుగు జిల్లాలో ఉన్న ములుగు జిల్లా కలెక్టర్ గారు ఐటిడిఏ పిఓ పర్యవేక్షణ చేయాలని లేదంటే ఆదివాసి ఉద్యమం ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు.ఏజెన్సీ ప్రాంతంలో వలస గిరిజనేతరులకు ప్రభుత్వ భూములపై వెంకటాపురం తాసిల్దారు ఎలా పట్టాలిచ్చారని ఆయన ప్రశ్నించారు.ఒక ఆదివాసులు సాగు భూమిని కూడా అడ్డుకుంటున్నారంటే రాజకీయ బలంతో ఆదివార చట్టాలను నిమ్మకు నీరు ఎట్టినట్లు ఎవరిస్తున్నారని ఆయన ఆరోపించారు కొమరం భీమ్ ఆదివాసులకు అన్యాయం చేస్తే మాత్రం వెంకటాపురం మండల కేంద్రంలో వలస గిరిజ నేతల భరతం పడతామని ఆయన మండిపడ్డారు.ఆదివాసీలు భారత రాజ్యాంగంలో చట్టాలు ఉన్నప్పటికీ ఈ నీచమైన రాజకీయ పార్టీలు తుంగలో తొక్కుతున్నారని ఆయన సూటిగా ప్రశ్నించారు.ఈ రేవంత్ రెడ్డి ఆదివాసుల పక్షాన పని చేయలేని పక్షంలోని ఇలాంటి ఉద్యమాలు కొనసాగుతున్నయని ఆయన అన్నారు. కొమరం భీమ్ కాలనీ ఆదివాసిలకు న్యాయం జరగకపోతే మాత్రం రేపు జరగబోయే సర్పంచి ఎన్నికల్లో మాత్రం కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేయొద్దని ఆయన ఆదివాసులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కొమురం భీం కాలనీ ఆదివాసులు పాల్గొన్నారు.

# అత్యంత వైభవంగా తిరుప్పావడ సేవ



**–మేళ్లచెరువు శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం నందు..**

**హుజూర్ నగర్‌డిసెంబర్ 19 మన వార్త):**సూర్యాపేట జిల్లా మేళ్లచెరువు మండల కేంద్రంలో వేంచేసి ఉన్నటువంటి శ్రీ గోదా భూనీల సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానము నందు తిరుప్పావడ సేవను ఘనంగా నిర్వహించడం జరిగింది.ధనుర్మాస మహోత్సవంలో భాగంగా ఈరోజు నాలుగో రోజు సందర్భంగా స్వామివారికి సుప్రభాతం ప్రాతః కాలార్చన తదుపరి తిరుప్పావై పాశుర విన్నపం జరబడింది.ఈ నాలుగో రోజు పాశురంలో వానదేవుడు అయిన పర్జన్యుడు చక్కగా కురవాలని పద్మనాభుడి యొక్క శంకు చక్ర ధనస్సుల వలె మెరుపులతో బాగా కురవాలని,పాడిపంట బాగుండాలని విన్నవించడం జరిగింది. ఈరోజు గురువారం సందర్భంగా తిరుప్పావడ సేవ సారెడ్డి రామలింగారెడ్డి– అప్పమ్మ దంపతులచే జరువబడింది. ఇట్టి కార్యక్రమంలో అర్చకులు నరగిరి నాధుని రంగాచార్యులు,శ్రీ దత్త విష్ణు, నల్లూరి తరుణ్, సుదర్శన్ ప్రసాదాచార్యులు ,మరియు భక్త బృందం పాల్గొన్నారు

## హుజురాబాద్ విద్యుత్ ఎస్టి అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ గా భూక్య రమేష్ నాయక్ నియామకం



**శంకరపట్నం:డిసెంబర్ 19 (మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**

తెలంగాణ రాష్ట్ర గిరిజన విద్యుత్ ఉద్యోగుల సంక్షేమ సంఘం హుజురాబాద్ నియోజకవర్గం ఎస్టి అసోసియేషన్ ఉపాధ్యక్షుడిగా భూక్య రమేష్ నాయక్ ను ఏకగ్రీవంగా బుధవారం ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా భూక్య రమేష్ నాయక్ మాట్లాడుతూ,,నాపై నమ్మకంతో నాకు హుజురాబాద్ ఉపాధ్యక్షుడుగా ఇచ్చినందుకు నేను నావంతు మా నాయకులకు కృషి చేస్తూ నాకు ఈ అవకాశం ఇచ్చిన జిల్లా నాయకులకు,రాష్ట్ర నాయకులకు రమేష్ కృతజ్ఞతలు తెలిపారు.

## మేళ్లచెరువు మండల కబడ్డీ అసోసియేషన్ అడ్ హాక్ కమిటీ నియామకం



**హుజూర్ నగర్ డిసెంబర్ 19 మన వార్త**

సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గం మేళ్లచెరువు మండల అడహాక్ కమిటీ నియామకం గురువారం మండల కేంద్రంలోని కస్తూరి వెంకటేశ్వర కళ్యాణ మండపంలో .రాష్ట్ర కమిటి చైర్మన్ భూలోక రావు,కన్వీనర్ కర్తయ్య,సభ్యులు మధు సమక్షంలో మేళ్లచెరువు మండల కమిటీ ఏకగ్రీవగా నియామకం జరిగింది.కమిటీ నూతన అధ్యక్షులుగా శెట్టి రామచందర్ రావు,సెక్రటరీగా మొర్రిమేకల బసవయ్య,కోశాధికారిగా ముడెం శ్రీనివాసరెడ్డి,ఉపాధ్యక్షులు గా మిట్టపల్లి సురేష్,కాకునూరి ప్రవీణ్ రెడ్డి,జాయింట్ సెక్రటరీలుగా బత్తుల మోహన్,భూతం గోపి ఈసి సభ్యులుగా బత్తుల బాలస్వామి,శేషం గోపి ఓర్సు మహేష్,మాదుగుల రవి నియామకమైనట్లు చైర్మన్ భూలోకరావు తెలిపారు.మండలంలోని ఔత్సాహిక కబడ్డీ క్రీడాకారులను ప్రోత్సహించాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు.రాష్ట్ర నీటిపారుదల,పౌరసరఫరాల శాఖా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారం,ఆశీస్సులతో ఈ పదవి దక్కడం సంతోషకరమని,క్రీడాకారుల అభ్యున్నతికి కృషి చేస్తానని కమిటీ అధ్యక్షుడు శెట్టి రామచందర్ రావు ఈ సందర్భంగా తెలిపారు.

# హుజూర్ నగర్ లో పాస్టర్ల ఆత్మీయ కలయిక



**హుజూర్ నగర్ డిసెంబర్ 19మన వార్త**

హుజూర్ నగర్ పరిధి శ్రీనగర్ కాలనీలో సి.ఎస్.ఐ షాలోమ్ చర్చి నందు సాగర్ గ్రూప్ చైర్మన్ పాస్టర్ కాంతారావు ఆధ్వర్యంలో పాస్టర్ల ఆత్మీయ కలయిక ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో గ్రూపు సెక్రెటరీ శాంతారాజ్యం వీరి ఆధ్వర్యంలో పాస్టర్లకు బహుమానాలను ఇచ్చారు అనంతరం గ్రూప్ చైర్మన్ మాట్లాడుతూ పాస్టర్లు దేవుని విలువలను కాపాడుచు ప్రజలకు ఆయన చూపిన మార్గాన్ని బోధించాలని ఆ మార్గంలో ముందుగా మనం నడవవలి క్రీస్తు ఏ విధంగా తనను తాను తగ్గించుకొని పశువుల పాకలో జన్మించాడో ఆ మాదిరికరమైన జీవితమనం జీవించాలి రాబోయే క్రీస్తు జన్మదినం మనమందరం ఆనందంగా జరుపుకోవాలని అనాధలను ఆప్తులను మనం ఆదుకోవాలి ఆ బాధ్యత మనపై ఉన్నది కాబట్టి మన పొరుగు వారిని ప్రేమించాలని క్రీస్తు చూపిన ప్రేమ జాలి దయ మనం కలిగి ఉండాలి ఇవి ప్రపంచాన్ని ఎంతో ఆకర్షించాయా ఈ లక్షణాలు కలిగి మనం జీవించాలని ఆయన తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాస్టర్లు పాస్టర్ అమ్మలు సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## ప్రతి కాలనీ అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ నుండి అభివృద్ధి పనులు



**–కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్..**

**–నాణ్యతతో త్వరగా పూర్తి చేయండి అంటున్న కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్...**

కల్వకుర్తి పట్టణంలోని ఇందిరానగర్ 21 వార్డ్ రోడ్ నెంబర్ 9 లో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి నిధుల నుండి శాంక్షన్ అయినా సిసి రోడ్డు పనులను ప్రారంభించిన సందర్భంగా పరిశీలిస్తున్న మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్. కల్వకుర్తి కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడుశ్రీకాంత్ రెడ్డి. 20వ వార్డు కౌన్సిలర్ పద్మచిన్న. కౌన్సిలర్ బాలునాయక్. మైనార్టీ ముస్లిం నాయకురాలు రేష్మ బేగం.కాంగ్రెస్ నాయకులు షాకీర్.పోలా ప్రవీణ్ కుమార్. మాజీ కౌన్సిలర్ చిత్తారి శ్రీనివాసులు.పరుశరాములు. ఇంద్రనగర్ కాలనీవాసులు పాల్గొన్నారు.

# అన్ని బిసి కులాల ఐక్యవేదిక జిల్లా కార్యాలయం ప్రారంభం



**భద్రాద్రికొత్తగూడెం జిల్లా డిసెంబర్ 19 మనవార్త ప్రతినిధి )**

మన దేశం ప్రజాస్వామ్య దేశం ప్రజాస్వామ్యంలో మెజార్టీ ప్రజలకే రాజకీయ అధికారం ఉండాలి. రాజకీయ అధికారమే మన అన్ని సమస్యలకు పరిష్కార మార్గం.కానీ ఈ రాష్ట్రంలో దాదాపు 60 శాతం ఉన్న బీసీలు ఈ 80 సంవత్సరాల స్వతంత్ర భారతదేశంలో అభివృద్ధికి రాజకీయ అధికారానికి ఆమడ దూరంలోనే ఉన్నారు . దానికి మనం ఇతరులను విమర్శించడం కంటే ముందు మన అనైక్యతే ప్రధాన కారణం అని గుర్తించి ఐక్యం కావలసిన అవసరం ఉన్నది అని ఈరోజు జరిగిన సమావేశం అభిప్రాయపడింది .ఏ పార్టీ పరిపాలన చేసినప్పటికీ బీసీలకు అన్ని రంగాల్లో అన్యాయం జరుగుతున్నది అని ఈ మధ్య జరుగుతున్న పరిణామాలను గుర్తించిన మన బీసీలు రాష్ట్రవ్యాప్తంగా బిసిలను చైతన్యం చేసే వివిధ రకాల కార్యక్రమాలలో భాగస్వాములు అవుతున్నారు. అందులో భాగంగామనం కూడా బీసీలంగా ఐక్యమై ఈ సమాజంలో అభివృద్ధిని ఆత్మగౌరవాన్ని చైతన్యాన్ని రాజకీయ అధికారాన్ని పెంచుకొనుటకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో( రాజకీయ పార్టీలకు బీసీ సంఘాలకు అతీతంగా అందరం కలిసి ) అన్ని బీసీ కులాల ఐక్యవేదిక జిల్లా కార్యాలయాన్ని ఈనెల 24 వ తారీకు మంగళవారం సాయంత్రం 3 గంటలకు కొత్తగూడెం బస్టాండ్ నుండి పోస్ట్ఆఫీస్ సెంటర్కు వెళ్ళు మార్గంలో పెట్రోల్ బంకు పక్కన బీసీ కార్యాలయాన్ని ప్రారంభించుకుందాం.కావున బిసి కుటుంబ సభ్యులందరూ మీ మిత్రులకు విషయాన్ని తెలియజేసి అందరూ కలిసి వచ్చి విజయవంతం చేయవలసిందిగా ఈరోజు జరిగిన సమావేశం కోరుతున్నది.కార్యాలయ ప్రారంభ అతిధులుచిరంజీవులు రిటైర్డ్ ఐఏఎస్ ,,బిసి ఇంటలెక్చువల్ ఫోరం వ్యవస్థాపకులు.శ్రీ ఇనుకొండ తిరుమలి ఢిల్లీ యూనివర్సిటీ ప్రొఫెసర్. శ్రీ సంగెం సూర్యారావు సీనియర్ జర్నలిస్టు. బీసీ సమాజ్ వ్యవస్థాపకులు. శ్రీ మల్లెల రామనాథం తెలంగాణ జన సమితి పార్టీ రాష్ట్ర కార్యదర్శి.ఆహ్వానించువారుబొడ్డుపెల్లి సత్యనారాయణబిసిమిట్టపల్లి సాంబయ్య బిసిచిటికెన ముసలయ్య బిసి కురిమెళ్ళ శంకర్ బిసి కాసోజు రామాచారి బిసి. పల్లపు లక్ష్మణ్ బిసి కౌన్సిలర్. తాళ్లూరి సత్యనారాయణ బీసీ నాజర్ హైమద్ బిసిమెట్టెల సైదిబాబు బిసి ఉబ్బనపల్లి కాశయ్య బిసి తదితరులు.

# అమిత్ షా అంబేద్కర్ పై చేసిన అనుచిత వాక్యాలు వెనక్కి తీసుకోవాలి



**ఇల్లంతకుంట డిసెంబర్:19 ( మన వార్త ప్రతినిధి బొంగోని రాజు )**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రంలో గురువారం అంబేద్కర్ సంఘాల ఆధ్వర్యంలో ఇటీవలే రాజ్యసభలో కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా మాట్లాడుతూ అంబేద్కర్,అంబేద్కర్ అంబేద్కర్ అనడం ఒక వ్యసనం అయిందని ఇంతలా అంబేద్కర్ పేరుకు బదులు హిందు దేవుళ్ళను స్మరిస్తే స్వర్గానికి పోతారని మాట్లాడి మహనీయుడు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ గారిని అవమానపరిచిన అమిత్ షా తిరును వ్యతిరేకిస్తూ.అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో పత్రిక విలేకరుల సమావేశంలో అంబేద్కర్ సంఘాల నాయకులు పసుల వెంకటి మాట్లాడుతూ దేశ హోంశాఖ మంత్రి అమిత్ షా గారికి ఈ భూమి మీద కంటే స్వర్గలోక ప్రాప్తి కొరకు ఆ మనువాద సిద్ధాంతాన్ని అమలు చేయాలని నీ కుటిల నీతిని ప్రదర్శించడం రాజ్యాంగాన్ని అవమానం పరచడమే అవుతుంది అని అన్నారు.ఈ రోజు మహనీయుడు రాసిన రాజ్యాంగం ద్వారానే ఆ అయోధ్య రాముడికే మోక్షం ఇచ్చాడు,అంతేకాకుండా నీవు ఎలా పరిపాలన చేయాలన్నది ఏ దేవుడు చెప్పలేదు,రాజ్యాంగం ద్వారానే తెలుసుకున్నావు అనే సంగతి మరిచావ అని,భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారిని అవమానించిన నీయొక్క పార్లమెంటరీ సభ్యత్వాన్ని తొలగించాలని అన్నారు. అంబేద్కర్ రాష్ట్ర రాజ్యాంగాన్ని అనుసరించి దేశ పాలన కొనసాగుతుందని గుర్తు అమిష చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని అంబేద్కర్ సంఘం నాయకులు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘ నాయకులు పసుల వేంకటి తడకపెల్లి భూమయ్య పట్నం మహేందర్ బెజ్జంకి శ్రీనివాస్ కుంటాల రామచంద్రం మచ్చ ప్రభాకర్ బట్టి క్రాంతి బర్ల చంద్రం తదితరులు పాల్గొన్నారు.

# అమిత్ షా వ్యాఖ్యలతో దేశ ప్రజల మనోభావాలు దెబ్బతిన్నాయి..



**వేములవాడ, డిసెంబర్ 19 (మన వార్త ప్రతినిధి నందు రావు):**

అమిత్ షా పై చర్యలు తీసుకునేంత వరకు కాంగ్రెస్ పోరాడుతూనే ఉంటుంది.లోకసభ లో కేంద్ర హోంమంత్రి అమిత్ షా డా. బి.ఆర్ అంబేద్కర్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ, అమిత్ షా ను వెంటనే భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేస్తూ అసెంబ్లీ ఆవరణలోని అంబేద్కర్ విగ్రహం వద్ద టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తో, రాష్ట్ర మంత్రులతో మరియు సహచర ఎమ్మెల్యేలతో, ఎమ్మెల్సీలతో కలిసి నిరసన కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్.

# బీఆర్ఎస్ పార్టీ, గిరిజన సంఘాల పోరాటంతోనే లగచర్ల రైతులకు బెయిల్



**డిసెంబర్ 19 మన వార్త ప్రతినిధి**

**–ఎల్ హెచ్ పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దశరథ్ నాయక్..**

బీఆర్ఎస్ పార్టీ, గిరిజన సంఘాల పోరాట ఫలితంతోనే ఈరోజు లగచర్ల రైతులకు బెయిల్ మంజూరు అయ్యిందని లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు కడ్తాల్ మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ అన్నారు. వికారాబాద్ జిల్లా లగచర్లలో నవంబర్ 11న ఫార్మా విలేజ్ పేరుతో జిల్లా కలెక్టర్, ఇతర అధికారులు భూసేకరణలో భాగంగా ప్రజాభిప్రాయ సేకరణ కోసం లగచర్ల వెళ్లిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో అధికారులపై దాడి చేశారన్న అభియోగాల కేసులో అరెస్టయి, జ్యుడీషియల్ రిమాండ్‌లో ఉన్న కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డితో పాటు 24 మంది రైతులకు నాంపల్లి స్పెషల్ కోర్టు బెయిల్ మంజూరు చేసింది. ఈ సందర్భంగా నాంపల్లి కోర్టు ఇచ్చిన తీర్పుని గౌరవిస్తున్నామని, బీఆర్ఎస్ పార్టీ, గిరిజన సంఘాల పోరాటంతో దాదాపుగా 40 రోజుల తర్వాత రైతులకు బెయిల్ మంజూరైనందుకు దశరథ్ నాయక్ హర్షం వ్యక్తం చేశారు. అమాయకపు గిరిజనులను చూసుకుని దౌర్జన్యంగా వాళ్ల భూములు లాక్కొని అల్లుడికి కట్టబెడదామని సీఎం రేవంత్ రెడ్డి ప్రయత్నం చేశారని ఫైర్ అయ్యారు. ఓ పక్క రైతులను జైల్లో వేసుకుంటూ మరోపక్క రైతు పండగ చేసుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి, సీఎం రేవంత్ రెడ్డికి రానున్న స్థానిక ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెబుతారని ఆయన జోస్యం చెప్పారు.

# ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో స్కూల్ మాక్ ఎలక్షన్




**డిసెంబర్ 19 మన వార్త ప్రతినిధి**

కల్వకుర్తి పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల కల్వకుర్తి నందు ఈరోజు నేడు మాదిరి ఎన్నికలు జరుపుకున్నాము.విద్యార్థులు చాలా ఉత్సాహంగా పాల్గొని ఎన్నికల ప్రక్రియను విజయవంతం చేశారు.పాఠశాల అధ్యక్షుని గా కుమార్ మరియు 6 నుండి10 తరగతుల ప్రతినిధులుగా చరణ్, అఖిల్, జయంత్ క్రిష్ నేహాల్. గెలిచారు.పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి జి ప్రసన్న. విద్యార్థులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమం నిర్వహించిన సాంఘికశాస్త్ర ఉపాధ్యాయులు జైపాల్ రెడ్డి, కవిత, పుష్ప మరియు ఇతర ఉపాధ్యాయ బృందానికి ధన్యవాదములు తెలిపారు.

# చివరి ఆయకట్టు వరకు సాగునీరందిస్తాం..



**– రైతులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం.**

**జమ్మికుంట, డిసెంబర్ 19( మన వార్త ప్రతినిధి):**

హుజురాబాద్ డివిజన్ పరిధిలోని చివరి ఆయకట్టు వరకు సాగునీరు రైతులకు అందిస్తామని,కాంగ్రెస్ అంటేనే రైతు ప్రభుత్వమని,రైతులను అన్ని విధాలా ఆదుకుంటామని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ వొడితల ప్రణవ్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ మేరకు ఎస్సారెస్పీ పరిధిలో ఉన్నటువంటి రైతులకు జనవరి ఒకటి నుంచి సాగునీరు విడుదల చేస్తామని దానికి సంబంధించిన ప్రణాళికలను అధికారులు రూపొందించారని,ఈ విషయమై ఇప్పటికే అధికారులతో మాట్లాడామని,రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

## స్తంభ పల్లి సాయిబాబా ఆలయ గురూజీ డాక్టర్ శ్రీ దేవదాస్ స్వామి దంపతులకు చిరు సన్మానం



**బోయిన్పల్లి డిసెంబర్ 19 ( మనవార్త ప్రతినిధి చేపూరి హరీష్)** రాజన్న సిరిసిల్ల జిల్లా బోయిన్పల్లి మండలం స్తంభంపల్లి సాయిబాబా ఆలయ గురూజీ డాక్టర్ శ్రీ దేవదాస్ స్వామి దంపతులకు పెళ్లిరోజు సందర్భంగా గురువారం రోజున మన వార్త రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జ్ దెబ్బేటి ప్రవీణ్ మన వార్త రిపోర్టర్ శ్రీధర్ కలిసి దంపతులు ఇద్దరికీ ఘనంగా చిరు సన్మానం చేసి రాజన్న లడ్డు ప్రసాదం అందజేయడం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గురూజీ దేవదాస్ స్వామి బంధువులు మరియు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆకతాయిలను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్న ఇన్స్పెక్టర్ మరియు షీ టీం బృందం



**హనుమకొండ జిల్లా డిసెంబర్ 19(మనవార్తప్రతినిధి కొడెపాక(శ్రీకాంత్):** హనుమకొండ లోనీ పబ్లిక్ గార్డెన్ ఏరియాలో మహిళల పట్ల ఆకతాయిల ఇబ్బందులు పేడుతున్నారు అనే విషయాన్ని తెలుసుకున్న షీ టీం బృందం నేటి సాయంత్రం సమయంలో రెక్కీ నిర్వహించి 20 మంది ఆకతాయిలను పట్టుకొని తమదైన శైలిలో కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది ఇదే విషయంపై రెక్కీ నిర్వహించి ఆకతాయిలకు పట్టుకొని కౌన్సిలింగ్ ఇచ్చిన షీ టీం ఇన్స్పెక్టర్ సుజాత మాట్లాడుతూ మహిళలకు రక్షణ కొరకు షీ టీం బృందం పనిచేస్తుందని ఎలాంటి సమయాల్లో అయినా మహిళలపై అసభ్యకరంగా ప్రవర్తించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎవరైనా వాట్సాప్, ఇంస్టాగ్రామ్, ఫేసుబుక్, సామజిక మధ్యమాలలో గాని ఎలాంటి పరంగా అయినా మహిళలపై అలా చేసిన ప్రతి ఒక్కరిపై చర్యలు తీసుకొని మహిళకు నాయ్యం జరిగెలాగా చూస్తూ మరియు మహిళలపై ఏ లాంటి సంఘటనలు జరిగిన షీ టీమ్ ని సంప్రదించాలని కోరారు ఏమైనా సమాచారం ఇవ్వాలనుకుంటే ఈ క్రింది నెంబర్లకు ఫోన్ చేయగలరు 8712685257 8712685142 8712685270. ఈ కార్యక్రమంలో ఎస్ ఐ కంచి విద్యాసాగర్ హెడ్ కానిస్టేబుల్ సూర్యనారాయణ, భాస్కర్ ,యాదగిరి, కానిస్టేబుల్స్ వంశీకృష్ణ, రాంరెడ్డి, మహిళా కానిస్టేబుల్ పూర్ణ , సువార్త తదితరులు పాల్గొన్నారు.

## బి.ఆర్.ఎస్ నాయకులపై మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ కనికరపు రాకేష్ ఘాటు వ్యాఖ్యలు




**-ఆది శ్రీనివాస్ ను విమర్శిస్తే ఊరుకునే ప్రసక్తే లేదని హెచ్చరిక.....**

**వేములవాడ డిసెంబర్ 19 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )**

ఆది' చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకనే బి.ఆర్.ఎస్ నాయకులు ఆరోపణలు చేస్తున్నారు గత పదేళ్ళలో బి.ఆర్.ఎస్ లీడర్లు చేయలేని అభివృద్ధిని వేము పది నెలల్లోనే చేసి చూపిస్తే చూడలేకపోతున్నారు.రాజకీయాలపై కనీస అవగాహన లేని వ్యక్తులు ఆదిపై అనవసర ఆరోపణలు చేయడం సిగ్గు చేటు ఆదిని విమర్శించే స్థాయి మీది కాదాన్న విషయం గుర్తుంచుకోండి.ఎవరు అవునన్నా కాదన్నా వేములవాడ అభివృద్ధి ఆదితోనే సాధ్యంగత పదేళ్లుగా ఎన్నడూ లేవని నోర్లు ఈ రోజు ఎందుకు లేస్తున్నట్లో.కేవలం మీ మనుగడ కొరకు మా నాయకులను విమర్శించడం సరికాదుగత పదేళ్ల పాలన ఎట్లా ఉందో...మా పది నెలలో పాలన ఎట్లా ఉందో తెలియడం లేదామీ కల్లబొల్లి మాటలు నియోజకవర్గ ప్రజలు నమ్మే స్థితిలో లేరన్న విషయం గమనించండిముమ్మాటికీ వేములవాడ గడ్డ కాంగ్రెస్ అడ్డానే.

## ప్రభుత్వ విద్యాసంస్థల విద్యార్థుల విజ్ఞాన విహార యాత్రల కోసం ఆర్టీసీ వారి స్పెషల్ బస్సులు



**-హుజూరాబాద్ డిపో మేనేజర్ రవీంద్రనాథ్ ఠాగూర్.**

**జమ్మికుంట, డిసెంబర్ 19( మన వార్త ప్రతినిధి):**

ప్రభుత్వ విద్యాసంస్థలు మరియు గురుకుల పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు విజ్ఞాన విహార యాత్రలకు మరియు సైన్స్ ఫెయిర్ కార్యక్రమాలకు అతి తక్కువ ఖర్చుతో టీజీస్ ఆర్టీసీ ప్రత్యేక బస్సులు అందుబాటులో ఉన్నాయని సూపర్ లగ్జరీ ఎక్స్ ప్రెస్ మరియు పల్లె వెలుగు వంటి బస్సులు కెపాసిటీ బట్టి వినియోగించుకోవచ్చని హుజూరాబాద్ డిపో మేనేజర్ రవీంద్రనాథ్ ఠాగూర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని ప్రభుత్వ విద్యాసంస్థలు మరియు గురుకుల పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు వినియోగం చేసుకోవాలి. ఆర్టీసీ బస్ లో ప్రయాణం సురక్షితం అని హుజూరాబాద్ డిపో మేనేజర్ రవీంద్రనాథ్ తెలిపారు. మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్స్::9959225924,9704833971, ఐలయ్య: 7382848235, చరణ్:9177324963.

## వేములవాడ యూనియన్ బ్యాంకు లో వృద్ధుడిని మోసం చేసిన వెంకటేష్ అనే వ్యక్తి




**-20వేల నుంచి 2 వేల రూపాయలు కాజేసి పారిపోయిన వెంకటేష్...**

**-నిందితున్ని పట్టుకొని రిమాండ్ కు తరలించిన పట్టణ సీఐ వీరప్రసాద్..**

**వేములవాడ డిసెంబర్ 19 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )**

వేములవాడ టౌన్ పరిధిలో యూనియన్ బ్యాంకు లో శాత్రాజుపల్లి చెందిన గుడిసె మాణిక్యం అను వ్యక్తి డబ్బులు 20,000 రూపాయలు అతని అకౌంట్ నుండి తీసుకుని లెక్క పెట్టేటప్పుడు పక్కనే ఉన్నటువంటి సిరిసిల్లకు చెందిన పిసుక వెంకటేష్ అనునతడు మాయమాటలు చెప్పి తను లెక్కబెడుతానని మాణిక్యం నుండి డబ్బులు తీసుకుని అందులో నుంచి 2000 రూపాయలు అతనికి తెలియకుండా తీసి మిగిలిన డబ్బులు అతనికి ఇచ్చి అక్కడ నుంచి పారిపోయాడు. గుడిసె మాణిక్యం ఫిర్యాదు మేరకు పోలీస్ వారు కేసు నమోదు చేసి నిందితుడైన పిసుక వెంకటేశంను పట్టుకొని ఈరోజు రిమాండ్ కు తరలించడం అయినది.బి. వీర ప్రసాద్, ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ తెలిపారు.

## అభిమానం చాటుకున్న మధ్యతరగతి కుటుంబం వికలాంగుడు ఓదెల నరేష్



**-జర్నలిస్ట్ న్యాయవాది అతికం రాజశేఖర్ గౌడ్..**

**వేములవాడ డిసెంబర్ 19 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )**

కరీంనగర్ జిల్లా గంగాధర మండలం గర్శకుర్తి గ్రామానికి చెందిన ఒక మధ్య తరగతి కుటుంబానికి చెందిన నిరుపేద వికలాంగుడు ఓదెల నరేష్ జర్నలిస్టు న్యాయవాది రాజశేఖర్ గౌడ్ పై అన్న మీద గొప్ప ప్రేమా అభిమానంతో వారి పేరు మీద అర్చన చేయించి తదనంతరం గొప్ప మనసుతో వేములవాడ రాజన్న ఆలయ ఆవరణలో వృద్ధులకు వికలాంగులకు మతి స్థిమితం లేని వాళ్లకు తనవంతుగా అరటి పండ్ల పంపిణీ చేయడం జరిగింది. ఈ పంపిణీ ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా అరటి పండ్ల పంపిణీ చేయడం జరిగింది. అని వికలాంగుడు నరేష్ తెలియజేశాడు. కుటుంబం చాలా మధ్యతరగతి కుటుంబం అయినా జర్నలిస్టు న్యాయ వాది అతికం రాజశేఖర్ గౌడ్ అన్న ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో కలిగి ఉండాలని వేములవాడ రాజరాజేశ్వర స్వామివారిని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాడు ఒక మధ్య తరగతి వికలాంగుడు ఓదెల నరేష్.

# మాదక ద్రవ్యాలకు అలవాటు పడవద్దు..




**-శ్రద్ధగా చదివి కన్నవారి కళలు నెరవేర్చాలి.**

**-పట్టణ సీఐ రవి.**

**జమ్మికుంట, డిసెంబర్ 19( మన వార్త ప్రతినిధి):**

మాదకద్రవ్యాల వినియోగం వాటి దుష్పరిణామాల గురించి సిఐ విద్యార్థులకు అవగాహన కల్పించారు. మాదక ద్రవ్యాలకు యువత బానిస కావద్దనీ జమ్మికుంట పట్టణ సీఐ వర%శీ%గ%శీ%టి రవి తెలిపారు. జమ్మికుంట మండలం గంద్రపల్లి లోని కస్తూరిబా పాఠశాలలో సైబర్ నేరాలు, డ్రగ్స్ గురించి గురువారం విద్యార్థులకు అవగాహన కల్పించారు. సైబర్, క్రైమ్ గురించి విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలన్నారు. విద్యార్థి దశలో డ్రగ్స్ అలవాటు చేసుకుని ఆరోగ్యాన్ని పాడు చేసుకోవడంతో పాటు అనేక నేరాలకు దగ్గరవుతున్నారని తెలిపారు. గంజాయి, డ్రగ్స్, మత్తు మందులు, గుట్కాలు ప్రమాదకరమన్నారు. విద్యార్థులు ఇంటర్ నెట్ ను మంచికి ఉపయోగించుకోవాలని అన్నారు. సైబర్ మోసగాళ్ల ఉచ్చులో పడవద్దని సూచించారు. బ్యాంక్ ఖాతా, ఏటీఎం పిన్ నెంబర్లు, ఓటిపి వంటి వివరాలు ఎవరికీ చెప్పవద్దన్నారు. ఆశ చూపిస్తే వాటికి ఆకర్షితులు కావద్దని సూచించారు. సైబర్ నేరాలకు గురికాకుండా మీ తల్లిదండ్రులకు వివరించాలని అన్నారు. సైబర్ మోసాలకు గురైతే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1930 కాల్ చేయాలని సూచించారు. వ్యక్తిగత ఫోటోలు డీపిలుగా పెట్టుకోవద్దన్నారు.సరదాకోసం ఒక్కసారి మాదకద్రవ్యాలు వాడితే అది వ్యసనంగా మారి జీవితాన్నే హరించి వేస్తుందని చెప్పారు. తమలాగా తమ పిల్లలు కష్టపడకూడదు చక్కగా చదువుకుని ఉన్నత స్థితికి ఎదిగి సమాజంలో గౌరవంగా బ్రతకాలని రెక్కలు ముక్కలు చేసుకుని చదివిస్తున్నారు మీ తలిదండ్రులు అని విద్యార్థులు చెప్పారు.శ్రద్ధగా చదువుకుని తల్లి దండ్రుల కళలను నెరవేర్చి ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు.మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలు గురించి విపులంగా వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు,అధ్యాపకులు, పోలిస్ సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

# కేటీఆర్ పై కేసు పూర్తి రాజకీయ కక్ష సాధింపే..




**-కాంగ్రెస్ సర్కారు దుశ్చర్యలను భరించేది లేదు.**

**-హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి.**

**హైదరాబాద్, డిసెంబర్ 19( మన వార్త ప్రతినిధి):**

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్పై కాంగ్రెస్ ప్రభుత్వం పెట్టిన కేసు పూర్తిగా అక్రమమని హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తీవ్రంగా మండిపడ్డారు. ఫార్ములా ఈ కార్ రేసింగ్ అవకతవకల పేరుతో కేటీఆర్పై పెట్టిన కేసు రాజకీయ కక్ష సాధింపులో భాగమని ఆయన ఆరోపించారు.కేటీఆర్ను కేసులతో వేధిస్తే బీఆర్ఎస్ శ్రేణుల స్ఫూర్తి దెబ్బతిందని భావిస్తే అది రేవంత్ రెడ్డి సర్కారు భ్రమ మాత్రమే అని అన్నారు.ప్రజల కోసం నిరంతరం పనిచేస్తున్న కేటీఆర్ లాంటి నేతలపై తప్పుడు ఆరోపణలు పెట్టడం కాంగ్రెస్ దుర్మార్గ పాలనకు ఉదాహరణ అని పాడి కౌశిక్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రజల సమస్యలపై పోరాడుతున్నందుకే కేసులుకేటీఆర్ చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు మరియు రాష్ట్ర ఇమేజ్ పెంచేందుకు ఆయన చేస్తున్న కృషికి ప్రజల మద్దతు పెరుగుతుండటమే కాంగ్రెస్ ప్రభుత్వానికి భయాన్ని కలిగించిందని కౌశిక్ రెడ్డి అన్నారు.రేవంత్ సర్కారు ప్రజా సమస్యలపై దృష్టి పెట్టకుండా, రాజకీయ కక్ష సాధింపుతో వేధింపులకు పాల్పడుతోందని ఆరోపించారు.తప్పుడు కేసులతో కేటీఆర్ను భయపెట్టే ప్రయత్నం చేయడం కాంగ్రెస్ ఆగడాలను బహిర్గతం చేస్తోందని వ్యాఖ్యానించారు.కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ పాలనను అడ్డుకుంటాం కేటీఆర్ పై పెట్టిన తప్పుడు కేసులను ప్రజాస్వామ్యవాదులు ఖండించాలని పాడి కౌశిక్ రెడ్డి పిలుపునిచ్చారు.రాజకీయ ప్రయోజనాల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం దిగజారుడు చర్యలకు దిగితే, బీఆర్ఎస్ శ్రేణులు ఎదుర్కొంటాయి. కేటీఆర్ లాంటి నేతలపై తప్పుడు కేసులు పెడితే ప్రజా సమస్యలపై పోరాటం ఇంకా ఉధృతంగా సాగుతుందని స్పష్టం చేశారు.రైతుల నుండి యువత వరకు మద్దతు ఆయనకు ఉంటుందని కౌశిక్ రెడ్డి వెల్లడించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం కేటీఆర్ పై కేసు పెట్టడం దుర్మార్గం. నిజాలను వెలుగులోకి తీసుకొచ్చి, కాంగ్రెస్ కుట్రలను పటాపంచలు చేయడం బీఆర్ఎస్ నాయకుల కర్తవ్యం అని అన్నారు.నిరంకుశ పాలనపై గట్టిగా పోరాటంకేటీఆర్ పై పెట్టిన తప్పుడు కేసు రాజ్యాంగ విలువలను, ప్రజాస్వామ్యాన్ని కించపరిచే చర్య అని అభివర్ణించిన కౌశిక్ రెడ్డి, రేవంత్ సర్కారు విధానాలను ఎదుర్కొనేందుకు బీఆర్ఎస్ శ్రేణులు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు.సమావేశం కోసం పిలుపు రాష్ట్ర ప్రజలందరూ కాంగ్రెస్ ఆగడాలను గమనించి, దీనికి తీవ్రంగా ప్రతిఘటించాలి. కేటీఆర్ పై పెట్టిన అక్రమ కేసును తక్షణం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తున్నాం అని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తన ప్రకటనలో పేర్కొన్నారు.